



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

జిల్లాల అనుబంధం






సంపుటి - 04 సంచిక - 235 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 22 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-


## మార్కెట్ అవసరాలకు

# అనుగుణంగా స్కిల్స్





- ఐటిఐల్లో సిలబస్ మార్పులు చేయాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్ అక్షర విజేత,**

మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. సచివాలయంలో కార్మిక, ఉపాధి క ల్పన శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్తపడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని

2లో

## అమెరికా పర్యటనకు

# బయలుదేరిన భట్టి

**-అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోకు హాజరు**



2

# ఐటిడిఎను బలోపేతం చేస్తాం : సీతక్క



**ఆదిలాబాద్,అక్షర విజేత,**

ఆదిలాబాద్ జిల్లా అంటే సీఎం రేవంత్ రెడ్డికి అమితమైన ప్రేమ అని మంత్రి సీతక్క అన్నారు. త్వరలో ఈ ప్రాంత సమస్యలను గుర్తించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శనివారం ఉట్నూర్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీడీఏ నిధులకు నోచుకోలేదని.. తమ ప్రభుత్వంలో ఐటీడీఏను బలోపేతం చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసులపై అఘాయి త్యాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ప్రాంతంలో ఆడబిడ్డలను పెళ్లిళ్లు చేసుకొని కొందరు భూములు రాయించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలో దీనిపై నివేదికలను తెప్పించుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 28న పర్యటనకు

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము
- రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



**హైదరాబాద్ అక్షర విజేత,**

ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం,



## కొనసాగుతున్న

# హైడ్రా కూల్చివేతలు

- కోకాపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత

**హైదరాబాద్ అక్షర విజేత,**

హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నగర శివారులోని నార్సింగి మున్సిపాలిటీలో గండిపేట మండల రెవెన్యూ అధికారులు, నార్సింగి మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. కోకాపేట్‌లో సర్వే నంబర్ 147లో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మించారు. దీంతో అధికారులు జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు. మరోపక్క నార్సింగి మున్సిపాలిటీలోని అక్రమంగా నిర్మించిన భవనాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. భవనానికి జి ప్లస్ 2 అనుమతులు తీసుకున్న వ్యక్తి జి ప్లస్ 5 నిర్మాణం చేపట్టాడు. అంటే 3 అంతస్తులు అదనంగా నిర్మించాడు. దీంతో భారీబందోబస్తు నడుమ అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని గండిపేట్ తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మరోవైపు బాధితులు మాత్రం అన్ని అనుమతులు తీసుకున్న తర్వాత డోర్ నంబర్,విద్యుత్ మీటర్లు పొందామని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టు పక్కల పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం చేపట్టినా వాటిని కూల్చివేయకుండా నిరుపేదలైన తమ ఇళ్లను మాత్రమే కూల్చివేశారంటూ బాధితులు ఆందోళనకు దిగారు.

## కాశ్మీర్‌లో మూడు

# కుటుంబాల పెత్తనం

**- వారికి బుద్ధి చెప్పాల్సిన సమయమిదే- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు**



2

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్



పరిశీలించాలని చెప్పారు. ఐటీఐ, ఏటీసీలేని అసెంబ్లీ సెగ్మెంట్లను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## అమెరికా పర్యటనకు బయలుదేరిన భట్టి

హైదరాబాద్ అక్షర విజేత,

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం అమెరికా, జపాన్ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లింది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఆధునిక పద్ధతులు, లోతైన అధ్యయనంతోపాటు పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం ఈ రోజు హైదరాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరింది. ఈనెల 21 నుంచి అక్టోబర్ 4 వరకు పర్యటన కొనసాగనుంది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఇంటర్నేషనల్ ఎక్స్-పోతోపాటు, ప్రముఖ కంపెనీల ప్రధాన కార్యాలయాల సందర్శన, పెట్టుబడిదారులతో డిప్యూటీ సీఎం సమావేశం కానున్నారు. ఈనెల 24,25 తేదీల్లో అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరగనున్న అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోలో పాల్గొంటారు. అక్కడ వివిధ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఈనెల 26న లాస్ ఏంజెల్స్‌కు చేరుకుంటారు. ఈనెల 27న ఎడ్ వార్డ్స్, సన్ బోర్న్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ విధానాన్ని పరిశీలిస్తారు. ఈనెల 28వ తేదీన పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. ఈ నెల 29న టోక్యోకి చేరుకుంటారు. ఈనెల 30న స్థానిక పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశం

## కాశ్మీర్‌లో మూడు కుటుంబాల పెత్తనం

శ్రీనగర్,అక్షర విజేత,

జమ్మూలో మూడు కుటుంబాలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం హింసను ప్రేరేపించాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. 1990ల్లో ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బు÷-లలెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయని షా అన్నారు.జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. 'ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలని మోదీ పిలుపునిచ్చారు.

# 28న పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజ్గ్ ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## యథా రాజా తథా పోలీసులు

# రాష్ట్రప్రభుత్వ తీరుపై హరీష్ మండిపాటు

హైదరాబాద్ అక్షర విజేత,



తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే.. సీనియర్ పోలీస్ అధికారులు పడిన కష్టమంతా వృథా అవుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు పోలీసు అధికారులకు సంబంధించి అవినీతి ఆరోపణలపై వచ్చిన కథనాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. యువ అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వాలు ఆదర్శంగా ఉండి, వాళ్లకి పని పట్ల నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని నేర్పించాలన్నారు. కానీ 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు రాష్ట్రంలో పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు. భారాస అధినేత కేసీఆర్ ఆలోచనలతో గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఆ ప్రక్రియలో ఎందరో తెలంగాణ సీనియర్ ఐపీఎస్ పోలీస్ అధికారుల పాత్ర కచ్చితంగా ఉందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే పోలీస్ అధికారులు పడ్డ కష్టమంతా వృథా అవుతుందన్నారు. ఒక్కసారి ఈ విషయాన్ని తెలంగాణ సీనియర్ పోలీస్ అధికారులు పునరాలోచించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు.

# ప్రజల విశ్వాసానికి తూట్లు

## - తిరుమల లడ్డూ కల్తీపై కిషన్ రెడ్డి

హైదరాబాద్ అక్షర విజేత,



కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈమేరకు కిషన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

# బోనస్ అనేది సింగరేణి కార్మికుల హక్కు

## - లాభాలు పెరిగినా బోనస్ తగ్గించారు
## - మండిపడ్డ బిఆర్ఎస్ నేత వినోద్ కుమార్

హైదరాబాద్ అక్షర విజేత,



బోనస్ అనేది సింగరేణి కార్మికుల హక్కు అని బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కార్మికుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. సింగరేణి సంస్థ 2023-2024 ఆర్థిక సంవత్సరంలో రూ.4,701కోట్ల వాస్తవ లాభాలు ఆర్జించిన, వారికిచ్చే బోనస్‌ను రూ,2,412 కోట్లకు పరిమితం చేయడం కార్మికులను మోసం చేయడమేనని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి పేరుతో కార్మికులను లాభాల నుంచి పక్కనపెట్టడం సరైన విధానం కాదని బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆల్ టైం రికార్డు ఉత్పత్తి సాధించినప్పటికీ.. గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది కేవలం రూ.20 వేలేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. సగం లాభాల నుంచే కార్మికులకు బోనస్ ఇస్తున్నారని తెలిపారు. గత పదేళ్లలో ఇదే అతి తక్కువ బోనస్ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2,289 కోట్ల బోనస్‌ను ఎగ్గొట్టడం సరైంది కాదని బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సింగరేణి సంస్థ లాభాలేమో 4,701 కోట్లు చూపించి కేవలం రూ,2,412 కోట్లలో మాత్రమే 33 శాతం బోనస్‌ను ప్రకటించారని తెలిపారు. తాజాగా ప్రభుత్వం ప్రకటించింది 33 శాతం కాదని 16.33 శాతమే అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలా ఎప్పుడూ జరగలేదని అన్నారు. వాస్తవంగా ప్రభుత్వం 4,701.కోట్ల లాభాలకు బోనస్ ప్రకటించి ఉంటే కార్మికులకు రూ,1400 కోట్లకు పైగా బోనస్ దక్కేదని తెలిపారు. ఒక్కో కార్మికుడికి బోనస్ రూపంలో రూ.2లక్షల వరకు వచ్చేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 50 శాతం గండికొట్టి గొప్పగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పొట్టగొడుతోందని మండిపడ్డారు.

అక్షర విజేత
STATE NEWS
ఆదివారం 22 సెప్టెంబర్ 2024


## బాలాపూర్ చౌరస్తాలో ప్రజలకు

# ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాలి

### - మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం,. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ చౌరస్తా లో గత కొద్ది రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉన్నందువలన బాలాపూర్ చౌరస్తా లో ఉదయం ఏడు గంటల నుంచి నలుమూలలల,.. సంబంధిత మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తో కలిసి సందర్శించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ బాలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా కొత్త సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు అదేవిధంగా నలుమూల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించడం జరిగింది.గత ప్రభుత్వం బాలాపూర్ చౌరస్తా లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత,..కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఆపేసి, అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా ముందు ముందు బాలాపూర్ చౌరస్తాని కానీ వినిఎరగని రీతిలో అభివృద్ధి చేసుకుందామని ట్రాఫిక్ రహిత బాలాపూర్ చౌరస్తాగా తీర్చిదిద్దుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ , ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్, అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ధర్నా జయప్రదం చేయండి

### - ప్రధానకార్యదర్శి ఆర్ దేవా




**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా సమావేశం నిర్వంచి ఈనెల 23 న హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అని పిలుపునిచ్చారు వారి డిమాండ్స దేశవ్యాప్తంగా sc సబ్ ప్లాన్ చట్టం అమలతో పాటు మరియు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ ను కేటాయింపు చేయాలి, అని ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిలిపివేయాలి.ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని. ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలి. నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి.అదేవిదంగా దళితులపై దౌర్జన్యాలు మరియు అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలి. భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలి. దళితులకు విద్యా హక్కు, భూమి హక్కు మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సాధారణ జనాభాగణతో పాటు సామాజిక,ఆర్థిక కులగణన నిర్వహించాలి అని ప్రకటనలో తెలిపారు.

# శిశుగృహ సిబ్బందికి చీరలు పంపిణీ




**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో శిశుగృహ సిబ్బందికి శనివారం రోజున చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ ఛైర్మన్ మండల పరశురాములు మాట్లాడుతూ, "ప్రతి 0 నుండి 06 ఏళ్ల పిల్లల సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకుని, పిల్లల ఆరోగ్య నిపుణులు సూచించిన పోషకాహారాన్ని అందించాలి" అని అన్నారు. "ప్రతి శిశువు మన సంపద, తెలంగాణ ప్రభుత్వం శిశు గృహ ఆయాల నెలసరి హనరోరియం వృద్ధి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శిశుగృహ మేనేజర్ డి. నాగేశ్, సామాజిక కార్యకర్త సంగి చైతన్య, శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీలో కావాలి.. బుగ్గ రాములు ముదిరాజ్ కు చోటు కల్పించాలి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం నూతన మార్కెట్ కమిటీ లో కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ కు చోటు కల్పించాలి అని మాధగోని జంగయ్య కోరారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్ గతనలభై సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ అధికారం ఉన్న లేకపోయినా నేను ఉన్నాను అంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు ధైర్యం చెప్పు కుంటూ ఇతర పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న గొప్ప నాయకుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడ కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ కు ఎలాంటి నామినేటెడ్ పదవి ఇవ్వలేదన్నారు. ఇప్పటివరకు కూడా మేజర్ గ్రామపంచాయతీ అయినా ఆరుట్ల గ్రామానికి ఏ ఒక్క నాయకుడికి కూడా ఇప్పటివరకు పార్టీ అధిష్టానం నామినేటెడ్ పదవి ఇచ్చి నదాఖలాలు లేవన్నారు. పార్టీ అధిష్టానం ఆరుట్ల గ్రామం పై దృష్టి పెట్టీ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ బీసీ నాయకుడైన కావాలి బుగ్గరాములు ముదిరాజ్ కు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో చోటు కల్పించాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు.

# పి.ఆర్.జి ఫౌండేషన్ జమ్మి మొక్కలు పంపిణీ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



దసరా సంబరాలు చివరిరోజుకి చేరుకోగానే అందరికీ గుర్తుకువచ్చేది జమ్మిచెట్టు. దసరా సాయంత్రం వేళ జమ్మికొట్టి, ఆ చెట్టు ఆకులను బంగారంగా భావిస్తూ పెద్దల చేతిలో పెట్టి ఆశీస్సులు తీసుకుంటారు. చెట్లని దైవంగా పూజించి కొలుచుకోవడం హైందవ సంస్కృతిలో భాగం అని పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవిందర్ గుప్త అన్నారు. శనివారం పి ఆర్ జి ఫౌండేషన్ కార్యాలయంలో జమ్మి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పి ఆర్ జి ఫౌండేషన్ సురేందర్ గుప్త మాట్లాడుతూ ప్రతి మొక్క ఒక ఆక్సిజన్ సిలెండర్ వంటిదని, "నా మొక్క, నా శ్వాస" నినాదంతో తమ ట్రస్ట్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నానక్ నగర్, కొత్తపల్లి గ్రామస్తులకు జమ్మి మొక్కలు అందజేశారు. జమ్మి మొక్కలు కావలసిన వారు మా ఫౌండేషన్ ను సంప్రదించాలని తెలిపారు.

## దేవరకొండ పట్టణ పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**

దేవరకొండ పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. దేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం దేవరకొండలో పాఠశాల విద్యార్థులతో మున్సిపల్ కమిషనర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## చందంపేట పాము కాటుకు గురై చిన్నారి మృతి...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**



చందంపేట మండలం పొగిళ్ళలో శనివారం పాము కాటుకు గురై చిన్నారి మృతి చెందింది. గ్రామానికి చెందిన కరంటోత్ కిషన్ నాయక్-గంగ దంపతుల కుమార్తె పవిత్ర(5) బాత్రూంకు వెళ్లగా పాముకాటుకు గురైందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే చికిత్స కోసం దేవరకొండ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి నివాళీలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు...



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం )లో సేవలను గుర్తు చేసుకొని వారికి ఘన నివాళులు అర్పించారు. స్వరాష్ట్రం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆయన త్యాగనిరతి తొలి ,మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాత్ర మరవలేనిదని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏ. నాగరాజు ,రావుల సదానందం, నెక్కొండ కిషన్ సీనియర్ నాయకులు దేవన విష్ణు వర్ధన్ రెడ్డి, కొలిపాక సతీష్, షేక్ అమర్, మండల సమ్మయ్య,, బంక సంపత్ , నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, మొహమ్మద్ జాఫర్, సింగారపు రవి ప్రసాద్,వల్లాపు రమేష్, తడక సుమన్ గౌడ్,,బోనగని యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి



**అక్షర విజేత నారాయణపేట /**

ధన్వాడ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి వేడుకలు జరిగాయి కార్యక్రమం లో పద్మశాలి కుల బాంధవులు చేనేత కార్మికులు, పద్మశాలి సంఘం నాయకులు బోర్లా శివాజీ మాకం సురేందర్ పూజారి లోకేష్ కేంచె బాలరాజు కేంచె భాస్కర్ రంగయ్య పెడుమూతి గోపి నర్సింలు భోగం బాలయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది..

## పరామర్శించిన కార్పొరేటర్



అక్షర విజేత కాజీపేట

కాజిపేట్ మండలం 47వ డివిజన్ డిజిల్ కాలనీకి చెందిన ఎండి కాసిం గుండెపోటుతో మరణించారని తెలుసుకొని ఆయనే భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళువర్పించి అతని కుటుంబాన్ని పరామర్శించి న 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవరం మధుకర్ పసునూరి మనోహర్ చిన్న రబ్బాని, వంశీ సమోధర్ కార్తీక్ ముస్లిం సోదరులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ..

### - మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రోజున నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారుతెలంగాణ కోసం కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహనకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు.కేసీఆర్, జయశంకర్ పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు,తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి గౌరవార్థం హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుశురాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు, హసన్‌పర్తి మండల నాయకలు పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్, కుమారస్వామి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గండ్రకోట రాకేష్ యాదవ్, వీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పరమర్శించిన ఎమ్మెల్యే అల్లుడు

అక్షరవిజేత కాజిపేట

కాజిపేట 47వ డివిజన్ డీజిల్ కాలానిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాసీం (పూల ) అనారోగ్యంతో మరణించిగా శనివారం రోజున ఉదయం పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారివెంట



47వ డివిజన్ అధ్యక్షులు అస్గర్,ఇప్ప శ్రీకాంత్ మైనారిటీ అధ్యక్షులు బబ్లు,సిరిల్ లారెన్స్,పసునూరి మనోహర్, తిరుపతి శ్రీనివాస్ , బార్ల రాజ్ కుమార్, తమ్మడి మధు మానస, పోగుల శ్రీనివాస్, బొబ్బిలి నాగరాజు, ఇప్ప రాకేష్, బంగారం, బుశపాక శ్రీనివాస్,గంటికోట వెంకన్న,డిప్పెల్లి రవి, జెరిపోతుల వెంకన్న,మాత్తంగి స్వామి, ఎండి అజిమ్, నాథరీ శ్రీనివాస్, బీజ్జ శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ చెందాల వసూళ్లు

# ఆగిపోవడంతో మల్లారెడ్డి మతిభ్రమించింది

- కమ్యూనిస్టు నాయకుడిని ఆవహించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి
- మార్క్సిస్టు సిద్ధాంతాన్ని వదిలేసి వ్యక్తిగత విమర్శలు చేసే స్థాయికి దిగజారిన నాయకుడు ఆముదాల మల్లారెడ్డి
- పల్లా మెప్పుకోసం ప్రజా సమస్యల గాలికి వదిలేసి వ్యక్తిగత విమర్శలకు దిగజారిన చిల్లర నాయకుడు ఆముదాల ఖబర్దార్ మల్లారెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి:

శనివారం రోజున కొమురవెల్లి మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకురుల సమావేశంలో సనాది భాస్కర్, లింగంపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి లు మాట్లాడుతూ మా నాయకుడి జోలికి వస్తే నిన్ను వదిలిపెట్టేది లేదు అని వారు హెచ్చరించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఏంతో పనిచేసి ఒక్క రూపాయి కూడా అవినీతి చేయని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డిని ఆముదాల మల్లారెడ్డి విమర్శించడం అందులో పూర్తిగా వ్యక్తిగత విమర్శలకు దిగజారడం చూస్తుంటే మల్లారెడ్డి ఎంతగా దిగజారాడు అనేది అర్థమవుతుంది ప్రతాపరెడ్డిని విమర్శించడం అంటే నువ్వు ఆకాశం పై ఉమ్మి వేసి, అది నీ పైన పడేట్టు నువ్వు చేసుకోవడమే అనేది నువ్వు తెలుసుకోవాలి. అసలు సిపిఎం పార్టీ కేంద్ర రాష్ట్ర విధానాలకు వ్యతిరేకంగా సిద్దిపేట ప్రాంతంలో అక్రమ వసూళ్ల కోసం తన వ్యక్తిగత ఆస్తుల పెంపు కోసం సిపిఎం పార్టీని మల్లారెడ్డి నడిపిస్తున్న తీరు చూస్తుంటే అముదాల మల్లారెడ్డి కి మెదడు పనిచేయక చాలా రోజులైంది అనేది అందరికీ అర్థం అవుతుంది ఆయన ఎప్పుడో తన రాజకీయ జీవితానికి స్వస్తి పలికి విశ్రాంతి తీసుకునేది ఉండే, పాపం అతనికి అలా విశ్రాంతి ఇవ్వకపోయేసరికి మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నాడో, ఏం చేస్తున్నాడో ఆయనకే అర్థం కావడంలేదు దానితో ఇలా రోడ్డుపై పడుతున్నాడు. కేంద్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో సిపిఎం పార్టీ విధానాలు కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుకూలంగా ఉంటే ఇక్కడ మాత్రం ఆముదాల మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై దిగజారి విమర్శలు చేస్తూ ప్రజలలో ఆయనకున్న కొద్దిపాటి విలువను కూడ ఎప్పుడో కోల్పోయాడు ఇప్పుడు ఆయనను కనీసం గుర్తించే వాళ్ళు కూడా లేరు ఆయనకు మిగిలింది పార్టీ పదవి ఒకటే.

భూముల వ్యవహారంలో భూముల లిటిగేషన్లను ఆసరా చేసుకుని వాటి ద్వారా డబ్బులు సంపాదించడం పంచాయతీలలో ఇన్వాల్వ్ అయ్యి లంచాలు తీసుకోవడం అక్రమచందాలు వసూలు చేసుకుని జీవితాన్ని గడపడం ఆయనకు అలవాటుగా మారింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తాను మద్దతు ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాకపోవడంతో తాను అనుకున్న స్థాయిలో అక్రమ వసూల్లు జరగకపోవడంతో నిరాశ నిస్పృహలలోకి పోయి ఆగం ఆగం అయ్యి పసలేని పనికిరాని ఆధారాలు లేని చిల్లర విమర్శలు చేస్తూ పూర్తిగా చిల్లరగా వ్యవహరిస్తున్నాడు అసలు ఆముదాల మల్లారెడ్డి కే కంటి పరీక్షలు నిర్వహించాలి మల్లారెడ్డిని జోకే కార్యకర్తలు ఈ విషయంపై కేర్ తీసుకోవాలను మేము సలహా ఇస్తున్నాం. ఎవరైతే అతనికి చందా ఇవ్వరో, సెటిల్మెంట్లు ద్వార కమిషన్లు ఇచ్చేందుకు ఎవరైతే ఆయన దగ్గరికి రారో ఆలాంటి వారిపై కక్ష, ఈర్ష పెంచుకొని వారిని తీయటి మాటలతోటి బొక్కబోర్ల పడవేసి కుట్రపూరితంగా ఎక్కడో ఒక దగ్గర వారిని ఇరికించి తాను లబ్ధి పొందేలా ప్లాన్ చేసి వారిని తన దగ్గరికి తెచ్చుకునే గొప్ప వ్యక్తి మల్లారెడ్డి. మీ గత ప్రవర్తనకు భిన్నంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను గాలికి వదిలేసి పూర్తిగా దిగజారి వ్యక్తిగత విమర్శలు చేసి మీ వ్యక్తిత్వాన్ని మీరే దిగజార్చుకున్నారు. ఇలా దిగజారి విమర్శలు చేయడంలో మీకు మీరే సాటి అని నిరూపించుకుంటున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు మా నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డితో కలసి పనిచేసిన మీకు అతని వ్యక్తిత్వం తెలవదా? అతని సామాజిక సేవ దృక్పథం కనబడలేదా? అతని సామాజిక బాధ్యత ను మీరు గుర్తించలేదా? చేర్యాల ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి ఆగడాలకు వ్యతిరేకంగా మా నాయకుడు ప్రతాపరెడ్డితో మీరు చేసిన స్నేహాన్ని పొందిన సపోర్టు ను మీకు వచ్చిన మతిమరుపు వల్ల మీరు మర్చిపోయి ఉంటారేమో కానీ అదంతా జనాలకు తెలుసు గత అసెంబ్లీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి కి టికెట్ రాగానే పల్లా ఇచ్చిన సంచులకు లొంగిపోయి అప్పటివరకు చేసిన ఉద్యమాలను స్నేహితాన్ని పార్టీ సిద్ధాంతాన్ని మర్చిపోయి డబ్బుల కోసం పల్లా రాజేశ్వరెడ్డి తో మిలాఖత్ అయి అసెంబ్లీ ఎన్నికల నుండి కొమ్మూరి ప్రతాపరెడ్డి గారిపైన కావాలని పనికిరాని, పసలేని, నిరాధార దుష్ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్న నువ్వు ఊసరవెల్లి రంగు మార్చినట్టుగా కాలమాణ పరిస్థితుల కనుగుణంగా ఎలా మారుతావో పసలేని రాజకీయాలు ఎలా చేస్తున్నావో ప్రజలంతా చూస్తున్నారు నువ్వు కమ్యూనిస్టు ముసుగులో ఉన్న బూర్జువా నాయకుడివి అనేది కూడ ప్రజలకు తెలుసు,పచ్చకామెర్లు వచ్చిన వానికి లోకమంతా పచ్చగానే కనబడినట్టు డబ్బుయావ పట్టిన మల్లారెడ్డికి లోకం మొత్తం అలాగే కనబడుతుంది కాబట్టి ఆయన తన గతం ఏంటి తాను ఇప్పుడు ఉన్న స్థితి ఏమిటి అనేది వెనుతిరిగి చూసుకోవాలని మేమే మీకు సలహా ఇస్తున్నాం ఇప్పటికే నీ అక్రమ వసూళ్లు అహంకారపూరిత చర్యలు అరాచకాల పై వ్యతిరేకతతో ఎంతోమంది పార్టీని వీడారు ఇంకా చాలామంది పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు ఉనికి కోల్పోయిన సిపిఎం పార్టీని పూర్తిగా తుడిచిపెట్టే ప్రయత్నం ఇతను చేస్తున్నాడు కాబట్టి సిపిఎం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఇతని పీడ వదిలించుకోకపోతే పార్టీ ఈ ప్రాంతంలో గతం గా మారిపోవడం ఖాయం అయినా ఇలాంటి వాడిని ఇంట్లో ఉంచాలి కానీ ఇలా రోడ్డుమీద వదిలేయడం ఎంత మాత్రం మంచిది కాదు అని మా తరఫున మీకు సలహా ఇస్తున్నాం అలాగే భవిష్యత్తులో మా నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై వ్యక్తిగత విమర్శలకు దిగితే తగిన రీతిలో నీకు గుణపాఠం చెప్పాల్సి వస్తుంది అని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈసమావేశం లో మండల కార్యదర్శి బుడిగే బిక్షపతి, కొమురవెల్లి గ్రామశాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, మల్లం బాలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సిములు, కాయిత మోహనరెడ్డి, తురాయి నవీన్, జనగాం శ్రీకాంత్, నర్సిములు, దొడ్ల విష్ణుమూర్తి, చింతల పర్శరాములు, బొచ్చు ఎల్లయ్య, ఏర్పులరాజు, బొచ్చు రాజు, పుట్ట రమేష్, ఉప్పల వంశీకృష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం రాజా మార్గం..!

### - కక్షిదారులు తమ కేసులు పట్ల రాజీ కుదుర్చుకోండి

### - ప్రధానన్యాయమూర్తి బి. వి.నిర్మలా గీతంబ




అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్

శనివారం రోజున వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ హనుమకొండ ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ–ఛాలన్ కేసులు ప్రీ– లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు మరియు చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1477 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 1366, ఎన్.ఐ.యాక్ట్ - 19, ఎం.ఎ.సి.టి.- 55, ల్యాండ్ అక్విజిషన్ -04, మనీ రికవరీ–09, అదర్ సివిల్ -44, మరియు ప్రీ–లిటిగేషన్ ఎలక్ట్రిసిటి కేసులు–2200, బ్యాంక్ కేసులు - 1451, బి.ఎస్.యన్.ఎల్. కేసులు–212 అని తెలిపారు.హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1044 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 737, ఎన్.ఐ.యాక్ట్ - 74, ఎం.ఎ.సి.టి.- 47, బ్యాంక్ రికవరీ–18, వివాహ సంబంధిత–76, అదర్ సివిల్ -92, మరియు ప్రీ–లిటిగేషన్ బ్యాంక్ కేసులు - 747, బి.ఎస్.యన్.ఎల్. కేసులు–269. అని తెలిపారు.రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ–లోక్ అదాలత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రీ–లోక్ అదాలత్ లో ప్రీ–లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రి–లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేస్తునమన్నారు.

### ఈ నెల 28న జరగబోయే లోకదాలత్

# కోసం పోలీసు అధికారులతో సమీక్ష

- సమీక్ష నిర్వహించిన మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

**అక్షర విజేత గద్వాల్ టౌన్**
ఈనెల 28వ తేదీన జరగబోవు లోక్ అదాలత్ కు సంబంధించి షాద్నగర్ కోర్టు కాంప్లెక్స్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో సమావేశం జరిగింది. అత్యధిక కేసుల పరిష్కారం దిశగా కొనసాగనున్న లోక్ అదాలత్ లో పోలీసుల ప్రమేయం చాలా అవసరం ఉంటుందని చైర్మన్ రాజ్యలక్ష్మి అభిప్రాయపడుతు ఈసారి జరుగు లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించే దిశగా పోలీసులు ప్రయత్నం చేయాలని ఆమె సమావేశంలో కోరారు. కక్షిదారులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని రాజీమార్గమే రాజ మార్గం లక్ష్యంగా తమ తమ సివిల్ మరియు క్రిమినల్ తగాదాలను లోక్ అదాలత్ లో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని చైర్మన్ రాజ్య లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సూరజ్ సింగ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్ దమేరా, షాద్నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి విజయకుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, ఎస్సై సుశీల, చౌదరి గూడెం ఎస్సై విజయ్ కుమార్, ఏఎస్ఐ శ్రీరాములు, కేశంపేట ఏఎస్ఐ నర్సింలు, రూరల్ సిఐ సత్యనారాయణ,



కొందుర్గు ఎస్సై కృష్ణయ్య, కొత్తూరు ఎస్ఐ మురళి గౌడ్, నందిగామ ఏఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ మరియు కోర్టు సిబ్బందితోపాటు కోర్టు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్, రాచకొండ కమిషనర్‌లకు నోటీసులు జారీ

- సెప్టెంబర్ 25 లోపు ఎలిమినేడు భూముల పూర్తి వివరాలు ఇవ్వలి... జాతీయ ఎస్టీ కమిషన్

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబులకు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు భూముల అంశంపై సెప్టెంబర్ 25 లోపు పూర్తి వివరాలు ఇవ్వాలని, జిల్లా కలెక్టర్ శశాంక్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబులకు జాతీయ ఎస్టి కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 26న జాతీయ ఎస్టి కమిషన్ కు ఎలిమినేడు అసైన్మెంట్ భూముల బాధిత సంఘం అధ్యక్షులు బుస్సు శ్రీకాంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ భూముల అంశంపై గతంలో హైకోర్టును ఆశ్రయించిన గిరిజన రైతులు, గత నాలుగు సంవత్సరాల నుండి భూ బాధితరైతుల పోరాటం కొనసాగిస్తున్నారు.




### గత నాలుగు సంవత్సరాలుగా మిషన్ భగీరథ పనులను

## నిర్లక్ష్యం చేసిన పనులను శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలి

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**
రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గకి కృతజ్ఞతలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజురాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం కొల్లాపూర్ మున్సిపాలిటిలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం నిన్న సమీక్షా నిర్వహించి నేడు కొల్లాపూర్ కు మంచి నీటి సరఫరా అయ్యే వాటర్ ట్యాంక్ ల ద్వారా పంపిణీ అవుతున్న వాటర్ లైన్లను మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు ఆధ్వర్యంలో ఈఈ, డిఈ, ఏఈ పరిశీలించడం జరిగింది.. మున్సిపల్ చైర్ పర్సన్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికారులకు సమీక్షా సమావేశంలో పలు సమస్యలు తెలియజేయడం జరిగింది..జిల్లా అధికారులు నేడు కౌన్సిలర్లు తెలియజేసిన సమస్యలను నేటి ఉదయం ఆరు గంటల నుండి వివిధ జోన్ లలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ లు బండయ్య గుట్ట, ఖాదర్ బాష దర్గా, శ్రీ కృష్ణ దేవస్థానం దగ్గర గల ట్యాంక్ ద్వారా పంపిణి అవుతున్న నీటి సరఫరాను పరిశీలించారు, అక్కడ పలు సమస్యలను గుర్తించి మిషన్ భగీరథ కాంట్రాక్టర్ లకు సూచనలు చేసి వారం రోజులలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలి అని ఆదేశాలు జారీ చేశారు.అదేవిదంగా జోనల్ వైజ్ గా ఉన్న ట్యాంక్ ల కింద ఎన్ని వాటర్ కనెక్షన్ లు ఉన్నాయో సర్వే చేసి నివేదికలు ఇవ్వాలి అని కోరడం జరిగింది.త్రాగు నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయి, అని తెలియజేశారు, మరల వారం రోజుల తర్వాత వచ్చి కొల్లాపూర్ లో మిగిలిన జోన్ లను పరిశీలిస్తాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లిమున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు తో పాటుగా మున్సిపల్ కౌన్సిలర్లు షేక్. రహీం పాష అబ్దుల్ నయుమ్ బరిగెల రాముడు రెడ్డి



సత్యం బరిగెల వేణు గోపాల్ కర్నె వాసు కర్నె శివ బోరెల్లి మహేష్ ఎల్లగౌడ్ మరియు జిల్లా అధికారి ఈఈ విజయ్ భాస్కర్, డిఈ శ్రీనివాస్ రావు జెఈ షబ్బీర్ మున్సిపల్ ఏఈ హేమలత మున్సిపాలిటి వాటర్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు చంటి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలో పాత బస్టాండ్ నందు జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు చంటి ఆధ్వర్వంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి కేకును తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా గజమాలతో ఘనంగా సత్కరించి జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సంపూర్ణ బంద్

- వ్యాపార వాణిజ్య సముదాయాలు విద్యాసంస్థలు చిరు వ్యాపారులు అందరూ బంద్ పాటించడంతో ఆసిఫాబాద్ పట్టణం బంద్ ఎఫెక్ట్ సంపూర్ణం
- ఆదివాసి హక్కులనూ చట్టాలను ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్
- ఆదివాసి హక్కుల పోరాట సమితి దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసుల పిలుపుమేరకు సంపూర్ణ బంద్ శాంతియుతంగా విజయవంతం అయింది ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ పాల్గొని బంద్ కార్యక్రమాన్ని వివిధ సంఘాల నాయకులతో కలిసి సంపూర్ణ బంద్ నిర్వహించారు ఈ రోజున ఆసిఫాబాద్ పట్టణం వారసంత కావడంతో బంద్ ప్రభావం మరింత ప్రాముఖ్యత కలిగింది పట్టణంలోని



అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలు అన్ని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు అనంతరం తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయకుమార్ విలేకరులతో మాట్లాడుతూ జైనూర్ లో ఆదివాసి మహిళా పై అత్యాచారం మరియు అత్యాయత్నం ఘటన కావడం చాలా బాధాకరమని ఆ నిందితుడికి వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టులో వేసి వెంటనే ఉరిశిక్ష వేయాలని లేకుంటే ఆదివాసి సంఘాలతో ఆదివాసి ప్రజలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు ఆదివాసి చట్టాలను 1/70 , పెస ఆక్ట్, మరియు ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని 1970 తర్వాత వచ్చిన గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు పంపించాలని ఆదివాసి భూములను కబ్జా చేసి పట్టాలు పొంది వారందరిని చర్యలు తీసుకొని తిరిగి ఆదివాసులకు భూములను అప్పగించాలని మరియు వివిధ ఆదివాసి హక్కులను చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుంటే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గోండ్వాన ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్రం రాజ్ కుమార్ గోండ్వాన ఫౌండేషన్ చైర్మన్ సిడం తిరుపతి తుడుం దెబ్బ జిల్లా నాయకులు మడపచి భీంరావ్ చాహకటి రామ్ కిషన్ చాహకటి బాలు మరియు తదితరులు పాల్గొన్నారు

### నూతన మార్కెట్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు) మార్కెట్ చైర్ పర్సన్ గా నియమించడానికి కృషి చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మల్ రెడ్డి యాదిరెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని శనివారం ఉదయం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో కుటుంబసమేతంగా కలిసి ధన్యవాదములు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, వెంకట్ గుప్తాను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

### ఏజెన్సీ మండలాలలో బంద్ ప్రశాంతం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురంభీం జిల్లా జైనూర్ ఘటనను ఖండిస్తూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది ఏజెన్సీ మండలాలయిన అసిఫాబాద్ లింగాపూర్ సిర్పూర్ యూ జైనూర్ కెరమెరి వాంకిడి తిర్యాని, మండలాలలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది కూరగాయల మార్కెట్ అన్ని రకాల వ్యాపార సముదాయాలు పాఠశాలలు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రసిడెంట్

- బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను మర్యాదపూర్వం కలిసిన సిహెచ్ యాదయ్య

**అక్షర విజేత మహేశ్వరం**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ, ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, కు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన అమీర్‌పేట్ గ్రామ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ డిప్యూటీ సర్పంచ్ సిహెచ్ యాదయ్య



### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మంత్రి సీతక్క



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రాష్ట్రంలోని మహిళలు అన్నిరంగాల్లో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు శనివారం మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ఉట్నూర్ మండల కేంద్రంలో ప్రారంభించారు మహిళ శక్తి క్యాంటీన్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు

# ఏఐటీయూసీ పోరాట ఫలితంగా కార్మికులకు లాభాల వాటా చెల్లింపు

**- ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్**

**- జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలి**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కార్మికులు గత 20 సంవత్సరాల నుంచి ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎన్నో అక్రమ కేసులు భరించి ఈరోజు లాభాల వాటా సాధించుకోవడం జరిగిందని కార్మికుల మరియు ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే ఈ హక్కు సాధించుకోవడం జరిగిందని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ అన్నారు శనివారం రోజున గోలేటిలో సింగరేణి కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులకు స్వీట్లు తినిపిస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ మాట్లాడుతూ పోరాట ఫలితంగానే కార్మికులకు 33% లాభాల వాటా కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాయలు చెల్లించడం జరుగుతుందని అన్నారు కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాలని గత 20 సంవత్సరాల నుంచి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేశామని గుర్తు చేశారు సింగరేణి కార్మికులు,కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లాభాల వాటా చెల్లించేందుకు కృషిచేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలియజేశారు ఇప్పటికైనా యాజమాన్యం జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మికులు భీమేష్ చందు ఇప్ప భీమయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఆరు తులాల బంగారం చోరీ



**అక్షర విజేత,చొప్పదండి:**
చొప్పదండి పట్టణంలోని యూనియన్ బ్యాంకు లో బంగారం తాకట్టు పెట్టడానికి వచ్చిన వ్యక్తి వద్ద నుండి బంగారం చోరీ జరిగిందని పట్టణ ఎస్సై జి అనూష తెలిపారు వివరాల్లోకి వెళితే భూపాలపట్నం గ్రామానికి చెందిన రాధా అనే మహిళ ఆరు తులాల బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టడానికి మధ్యాహ్న సమయంలో వచ్చిందని తాకట్టుకై జిరాక్స్ పేపర్ ల కొరకు బయటకు వచ్చి మళ్లీ బ్యాంకుకు వెళ్లి చూడగా తన ప్లాస్టిక్ కవర్లో ఉన్న ఆరు తులాల బంగారం రెండు తులాల మువ్వల హారం ఐదు బంగారం చైన్లు మొత్తము ఆరు తులాల బంగారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగలించారని బాధితురాలు రాధా అనే మహిళ కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై అనూష తెలిపారు

# నార్సింగి విద్యుత్ సబ్ స్టేషన్‌కు సెల్ ఫోన్ బహుకరణ

**అక్షరవిజేత,పాపన్నపేట**
పాపన్నపేట మండల పరిధిలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంకు వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శనివారం ఆర్కెల మాజీ ఎంపిటిసి సభ్యులు రేణుకరాజు నాయక్ సెల్ ఫోన్ ను బహుకరించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో సెల్ ఫోన్ లేకపోవటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సెల్ ఫోన్ బహుకరించినట్లు పేర్కొన్నారు. రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఎవరికి ఫోన్ చేయాలో అర్థంకాని పరిస్థితి దాపురించిందని వెల్లడించారు. ప్రజలు, వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోవద్దని, సబ్ స్టేషన్ నెంబర్ 9492079443 కు విద్యుత్ అంతరాయం ఏర్పడితే వినియోగదారులు ఫోన్ లో సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆపరేటర్ ఎండి.సద్దాం హుస్సేన్,లైన్ మెన్ సాయబు గారి సురేందర్,ఆర్టిజన్ ఎం.బాబునాయక్,ఆఫీసు అసిస్టెంట్ వడ్ల అభిషేక్ తదితరులు ఉన్నారు.సబ్ స్టేషన్ కు సెల్ ఫోన్ అందజేయడం పట్ల విద్యుత్ సిబ్బంది రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గజ్వేల్,సిద్దిపేట రైల్వే స్టేషన్‌లకు బస్సు సౌకర్యం కల్పించాలి

**-బండారు రామ్మోహనరావు**






**అక్షర విజేత గజ్వేల్**
గజ్వేల్ సిద్దిపేట రైల్వే స్టేషన్ లకు ప్రయాణకులు వెళ్లడానికి ఎలాంటి రవాణా సదుపాయం లేనందువల్ల ప్రయాణికులు రైల్వే సేవలను ఉపయోగించుకోలేక పోతున్నారని ప్రతిరోజు రైలు వచ్చే సమయానికి ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ మరియు సిద్దిపేట బస్టాండ్ నుండి సిద్దిపేట రైల్వే స్టేషన్ ల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు ఆర్టీసీ రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు రైల్వే అధికారులతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో ,సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్లకు కు ఒక విజ్ఞాపన పంపుతున్నానని ఆయన తెలిపారు.సిద్దిపేట మనోహరాబాద్ రైల్వే సేవలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి గజ్వేల్ రైల్వే స్టేషన్ నుంచి సిద్దిపేట రైల్వే స్టేషన్ వరకు బండారు రామ్మోహన్ రావు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం గజ్వేల్ నుంచి సిద్దిపేట వరకు రైలులో ప్రయాణించారు. ఆయన గమనించిన విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకువస్తానని తెలిపారు.సికింద్రాబాద్ సిద్దిపేట రైల్వే లైన్ లో ప్యాసింజర్ రైలు ప్రవేశపెట్టి ఒక సంవత్సరం దాటినా కూడా ఇప్పటివరకు ప్రయాణికుల సంఖ్య పెరగకపోవడానికి రైల్వే స్టేషన్ కు వెళ్లడానికి అదే విధంగా రైలు దిగిన వారికి మళ్లీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్, సిద్దిపేట పట్టణాలకు రావడానికి సరి అయిన విధంగా సౌకర్యం లేకపోవడమే కారణమని ఆయన అన్నారు.కేవలం 30 రూపాయల తో సిద్దిపేట నుంచి సికింద్రాబాద్ వరకు బస్సులో ప్రయాణిస్తే 160 నుండి 200 రూపాయలు చార్జి అవుతుందని ఆయన తెలిపారు. బస్సులో ప్రయాణించే డబ్బుతో ఐదు ఆరుగురు చవకగా రైలులో ప్రయాణించే వీలు ఉన్నా కూడా ప్రయాణికులు పెరగకపోవడానికి రైల్వే స్టేషన్ కు చేరడానికి సరైన సౌకర్యం లేకపోవడమే ప్రధాన కారణమని ఆయన వివరించారు.ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో రెబ్బెన గ్రామంలో ఉన్న అసిఫాబాద్ రోడ్డు అనే రైల్వే స్టేషన్లో గత అర్ధ శతాబ్దానికి పైగా రైళ్లు వచ్చే సమయానికి రెబ్బెన నుండి ఆసిఫాబాద్ వరకు సుమారు 13 కిలోమీటర్ల దూరం వరకు ఆర్టీసీ డిపో వారు బస్సులు నడుపుతున్నారని ఆయన తెలిపారు. అలాగే ఆముదాల వలస శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ నుండి శ్రీకాకుళం వరకు 15 కిలోమీటర్ల దూరం కూడా బస్సులు నడుపుతున్నారని ఆయన అన్నారు.ఇప్పటికైనా ప్రజ్ఞాపూర్ సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మేనేజర్లతో సంప్రదించి రైల్వే అధికారులు రైల్వే స్టేషన్ వరకు రైలు వచ్చే సమయానికి ముందుగానే బస్సు సౌకర్యం కల్పించాలని రామ్మోహనరావు డిమాండ్ చేశారు. సిద్దిపేటలో స్టేషన్ రావడానికి ఒక్కొక్కరికి 30 నుండి 50 రూపాయల వరకు తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.అలాగే కరీంనగర్ కొత్తపల్లి వరకు ఈ రైల్వే లైను వీలైనంత త్వరగా పూర్తిచేసి కరీంనగర్ నుండి బెంగళూరు, తిరుపతి, చెన్నై నగరాలకు రైలు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. అలాగే సికింద్రాబాద్ నుండి ఢిల్లీ వరకు వయా కరీంనగర్ పెద్దపల్లి ద్వారా మార్గాన్ని సుగమం చేస్తే సికింద్రాబాద్ కాజీపేట వరకు ఉన్న రైల్వే లైన్ పై ఒత్తిడి తగ్గుతుందని ఆయన సూచించారు. అలాగే మనోహరాబాద్ నుండి ఢిల్లీ వరకు డైరెక్ట్ గా రైల్వే సౌకర్యం కల్పించడానికి వీలవుతుందని బండారు రామ్మోహన్ రావు అన్నారు.

# పలు దేవాలయాలను దర్శించుకున్న నందీశ్వర యూత్ సభ్యులు



**అక్షర విజేత, ఆర్మూర్ :**
భీంగల్ పట్టణ కేంద్రంలోని నందిగల్లీ నందీశ్వర యూత్ సభ్యులు శుక్రవారం రాత్రి, కాళేశ్వరం, భద్రాచలం పర్ణశాల, మేడారం సమ్మక్క-సారక్క, రామప్ప, వరంగల్ లోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు నందీశ్వర యూత్ అధ్యక్షులు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అతిపెద్ద వినాయకుని తీసుకొచ్చి పలువురి మన్నలను అందుకున్నందుకు అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడితో దేవుళ్లను దర్శించుకుంటున్నామని, మా యూత్ కు పూర్తి సహాయ సహకారాలు అందించిన సీనియర్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పోలీస్ శాఖ, మున్సిపల్ సిబ్బందికి, అధికారులకు, గల్లీలోని పెద్దకాపులకు, సంఘాల వారికి నిత్య అన్న సత్రం చేసిన దాతలు, లడ్డూ వేలంలో పాల్గొన్న వారికి, లక్కీడ్రా లో పాల్గొన్న పెద్దలకు అంతేకాకుండా గల్లీలోని మహిళలకు, పిల్లలకు, పెద్దలకు, ప్రేమతో ప్రతి సంవత్సర మా వినాయకుని ఆదరిస్తూ సపోర్టుగా నిలుస్తున్న భీంగల్ ప్రజలకు మమ్మల్ని ఆదరించాలని కోరుతూ ధన్యవాదాలు తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగి దయ్యపు బాలకృష్ణ ఆకస్మిక మృతి



**అక్షర విజేత వీపనగండ్ల:**
వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యపు 41సం" బాలకృష్ణ ఆకస్మికంగా చనిపోయారు. మృతునికి భార్య శిల్ప, చిన్న వయసు గల ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల వివరాల శుక్రవారం తెల్లవారుజామున ఉదయం రెండు గంటలకు తెల్లవారితే శనివారం శ్వాసకు సంబంధించిన ఇబ్బంది అవుతుందని తెలుపగా వెంటనే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకెళ్లామని అక్కడ ఉన్న ఆస్పత్రి సిబ్బంది సలహా మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం వనపర్తి జిల్లా కేంద్రానికి తీసుకెళ్లామని అక్కడి నుండి వారి సలహా మేరకు హైదరాబాదుకు మెరుగైన చికిత్స కోసం తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలోనే కన్నుమూశారు. విషయం తెలుసుకున్న డిఆర్డిఓ అధికారి ఉమాదేవి ఏపీడి సుల్తాన్, హెచ్ఆర్ మేనేజర్ వెంకటయ్య, ఏపీవో,టిఏ ఉద్యోగులు మరియు తదితర కార్యాలయ సిబ్బంది మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిర్వహణ ఖర్చు కోసం విలువ వేల రూపాయలు అందజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే వచ్చే ఆర్థిక సహాయం త్వరగా కుటుంబ సభ్యులకు అందజేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎంతో సౌమ్యుడిగా పేరు ప్రఖ్యాతలు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగి చనిపోవడం పట్ల కాలనీవాసులు మరియు స్థానికులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# తెలంగాణ జాతిపిత కొండ బాపూజీ వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత, నందిపేట్ :**
మండల కేంద్రంలో గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు శనివారం మండల పద్మశాలి అధ్యక్షులు మాన్ పూర్ భూమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి అధ్యక్షులు భూమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పద్మశాలీలకు చెందిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనలో తన వంతు కృషిచేసిన ఏకైక తొలి బీసీ నాయకుడని వారు కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆస్తులను సైతం అందించి, ఉద్యమానికి ఊపిరి పోసి పద్మశాలీలకు గుర్తింపు తీసుకువచ్చిన ఉద్యమనేత అని పేర్కొన్నారు. తన వంతు కృషిగా లక్ష్మణ బాపుజీ విగ్రహం కొరకై 25వేలు విరాళంగా ఇస్తానని మాట ఇచ్చారు. మండల అధ్యక్షులు బొడ్డు రాజశేఖర్ మాట్లాడుతూ సమస్యలపై కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో ముందుకు సాగుతూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బాలగంగాధర్, మార్కండేయ గూడి అధ్యక్షులు స్వర్గం నరసయ్య, మాజీ వార్డు సభ్యులు



అనంతుల రాజు, గంగాధర్, ఎనిమిది తర్పల సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ హుండి లెక్కింపు



అక్షర విజేత, ఆర్మూర్ :
బాల్కొండ నియోజకవర్గంలోని అతి ప్రసిద్ధిగాంచిన శ్రీ నింబచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ, అన్నదాన సత్రం హుండీ లెక్కింపు శనివారం జరిగింది. రాష్ట్ర దేవదాయ కమిషనర్ విజయ రామారావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఆలయపు హుండీ ద్వారా 8,01,274 ఆదాయం సమకూరిందని, అన్నదాన సత్రంహుండీ ద్వారా 7,62,836 ఆదాయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, మహిళా భక్తులు, సర్వ సమాజ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ముక్కుపచలరని అమ్మాయిని చెర పట్టిన ముగ్గురు యువకులు

## లైంగిక వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి బాలిక ఆత్మహత్య

అక్షర విజేత కేటి దొడ్డి
గద్వాల జిల్లా కేటు దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన కర్రెప్ప లక్ష్మీ దంపతులకు పెద్ద కుమార్తె గత సంవత్సరం పదో తరగతి నందిన్నే ఉన్నత పాఠశాలలో చదువుకుంది. ఈ సంవత్సరం ఇంటి దగ్గరే ఉండి పొలం పనులు చేసుకుంటుంది. ఈ క్రమంలో బాలిక ఐదు రోజుల కిందట పొలం దగ్గర పురుగులు మందు తాగింది. గమనించిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించగా చికిత్స అందిస్తుండగా రెండు రోజుల తర్వాత స్పృహలోకి



వచ్చి తన చావుకు కారణం అయినా విషయాలు వెల్లడించగా తల్లిదండ్రులు విని విస్తూపోయారు. నా చావుకా ముగ్గురే కారణమని మన ఇంటి పక్కలో ఉండే జై చంద్ర, పొలానికి వెళ్లే మార్గ మధ్యలో ఉండే విద్యుత్ ఉపకేంద్రంలో పనిచేసే లైన్మెన్ జగదీశ్వర్ రెడ్డి, ఇంటి వెనుకాల ఉండే వీరేష్ ఈ ముగ్గురు నన్ను పొలమార్లు లైంగికంగా వేధించి అత్యాచారం చేశారని వారు వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగినట్లు బాలిక తనకి వివరించినట్లు తండ్రి కర్రెప్ప తెలిపాడు. మరో మూడు రోజులు నా బిడ్డ చికిత్స పొంది మరణించిందని తండ్రి తెలిపారు. శనివారం బాలిక మృతదేహాన్ని సందర్శించిన సీఐ బాలిక మృతికి కారణమైన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎలాంటి రాజు మార్గాలు వెతకవద్దని తల్లిదండ్రులకు సూచించాడు. మైనర్ బాలిక మృతికి కారణమైన ముగ్గురు యువకులను కఠినంగా శిక్షించాలని వారిపై ఫోక్స్ చట్టం కింద కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కేజీబీవీ లో పేరెంట్స్ మీటింగ్

అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ ఓ సరిత ఆధ్వర్యంలో శనివారం పేరెంట్స్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈఓ వై ప్రభాకర్,సీఎం డి రాజశేఖర్ పాల్గొని పలు సూచనలు సలహాలు తెలిపారు. అనంతరం ఎస్ ఓ సరిత మాట్లాడుతూ



తల్లిదండ్రులు ఎదుట పిల్లల యొక్క ప్రతిభాపాటావాలను ప్రదర్శించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని ఆమె వివరించారు. తరగతి గదిలో విద్యార్థునులు ఏర్పాటు చేసిన వివిధ అంశాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు .ప్రతిభ కలిగిన విద్యార్థులు చేత బోధన పాఠాలు చెప్పించారు. అకాడమీలో పిల్లలకు డ్రెస్ యూనిఫామ్, పుస్తకాలు, రాత పుస్తకాలను అందించినట్లు ఆమె తెలిపారు. తల్లిదండ్రులకు చిన్న చిన్న మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి ఆటలలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులను ఎంఈఓ ప్రభాకర్,రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఇంకా పాఠశాలలు కావలసిన అవసరాలు సదుపాయాలు సమస్యలు ఏమైనా ఉన్నా మా దృష్టికి తెచ్చిన ఎడల వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునియులు ఏ రేణుకాదేవి, కే సులోచన,కవిత, కే కృష్ణవేణి, ఉమామహేశ్వరి, నాగమణి,జ్యోతి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్- బ్యాగులను బహుకరించిన కోటివీటి కంపెనీ యూత్ ఫర్ స్వచ్ఛంద సేవ సంస్థ

### - సేవా సంస్థలు సహకారాన్ని అందించాలి

### - మండల విద్యాధికారి నీలకంఠం



అక్షర విజేత పాపన్నపేట
కొటివిటి ప్రైవేట్ కంపెనీ,యూత్ ఫర్ సేవా స్వచ్ఛంధ సంస్థ వారు పాపన్నపేట



మండల పరిధిలోని లింగాయిపల్లి-చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, స్పోర్ట్స్ కిట్స్ ను బహుకరించారు. సేవా సంస్థలు సహకారాన్ని అందించాలని మండల విద్యాధికారి నీలకంఠం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారినీలకంఠం, కొటివిటి కంపెనీ ప్రతినిధులు రజినీకాంత్ ,మిలాన్ కొలుకురి సురేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం ,గ్రామపెద్దలు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 44- వ జాతీయ రహదారిపై పుల్లూరు చెక్ పోస్టు వద్ద మెగా వాహనాల తనిఖిలు చేపట్టినా జిల్లా పోలీస్ యంత్రాంగం

- ప్రమాదాలు జరగకుండా వాహన దారులు సామాజిక బాధ్యత తో ప్రవర్తించాలి
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్
- తనిఖీలను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్







అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
ఆలంపూర్: డి.ఎస్పి కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా సివిల్ , సాయుద బలగాలు, రవాణా శాఖ ఆధికారులు, సిబ్బంది తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లో జాతీయ రహదారి పై సాయంత్రము 4 గంటల నుండి 6 గంటల వరకు పుల్లూర్ చెక్ పోస్టు దగ్గర మెగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముగ్గురు సీఐ లు, 18 మంది ఎస్సై లు,180 మంది పోలీస్ సిబ్బంది తో చేపట్టినా మెగా వాహన తనిఖీల్లో కర్నూల్ వైపు నుండి ఇటు హైదరాబాద్ వైపు నుండి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేశారు, వాహనాలకు సంబంధించిన పత్రాలను, వాహనాల డ్రైవరు లకు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు, పరిమితికి మించి ప్యాసింజర్ లను తీసుకెళుతున్న వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించారు, గూడ్స్ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అందుకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు, బస్సు లను సైతం ఆపి ప్యాసింజర్ బ్యాగ్ లను తనిఖీ చేసి పంపించారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ ను పరిశీలించారు.ఈ తనిఖీల్లో 76 బస్సులు, 256 గూడ్స్ వాహనాలు, 168 లారీలు, 171 కార్లు,134 ఆటోలు,365 బైక్ లను తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఏలాంటి ధ్రువ పత్రాలు లేని 05- బొలిరో వాహనాలు, 124- ఆటోలు,102 ద్వి చక్ర వాహనాలు సీజ్ చేసి , 16 డి డి కేసులు,35 ఓవర్ స్పీడ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా వాహన దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా మూడు రాష్ట్రాలకు సరి హద్దుగా ఉన్నందున జాతీయ రహదారి పై ఎలాంటి ఇల్లీగల్ మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ కాకుండ ఉండేందుకు మరియు గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్స్ ను తరలించకుండ ఉండేందుకు మరియు ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ను తరలించకుండా ఉండేందుకు వాహన దారులకు,ప్యాసింజర్స్ ను అవగహన కల్పించేందుకు మెగా వాహన తనిఖీలు చేపట్టినట్టు ఎస్పి తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ను తరలించవద్దు అని , గూడ్స్ వాహానాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్యాసింజర్స్ ను తరలించకూడదని , ఈ మధ్యనే పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్స్ వెళ్ళడం వల్ల ప్రమాదం జరిగిన విషయన్ని గమనించాలని అన్నారు. ఉల్లంఘించిన వారికి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని , ట్రాఫిక్ నియమాలను పాటించాలని , ఇంటి నుండి బయటకు వచ్చిన ప్యాసింజర్స్ కు సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చగలమనే నమ్మకం వాహన దారులు కల్పించాలని అన్నారు. ఈ మెగ తనిఖీల్లో వాహన దారులకు ఏలాంటి ఆటంకం కలుగకుండా తనిఖీలు చెప్పట్టినట్లు జిల్లా ఎస్పి తెలిపారు.ఈ తనిఖీల్లో ఆలంపూర్,గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, నాగేశ్వర రెడ్డి, టాటా బాబు, అసిస్టంట్ మోటార్ వెహికల్ ఇన్స్టక్టర్ రాజు, 18 మంది ఎస్సైలు, 180మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

# మేగా లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కారించుకోవచ్చు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.వైజయంతి ఆదేశాల మేరకు శనివారం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మినర్సయ్య ఉమ్మడి జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాల గురించి బాధితులకు సాక్షులకు సాక్ష్యం ఇవ్వడంలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ నెల 28న మేగా అదాలత్ ద్వారా రోడ్ ప్రమాదాల కేసులు, వేరే వివిధ కేసులు పరిష్కరించడానికి అవలంబించవలసిన నిబంధనల గురించి క్లుప్తంగా వివరించారు. నేర పరిశోధనలో పోలీసులు తీసుకవలసిన జాగ్రత్తలు, నూతన చట్టాలను అవలంబించి నేరస్తులకు శిక్ష పడేటట్లు పబ్లిక్ ప్రాసిక్యుటర్లు వారి యొక్క పరిధిలోని పోలీసు వారికి సలహాలు ఇవ్వలని ఆయన కోరారు. ఈ సమావేసంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజ గోపాల్ గౌడ్, రాజా రెడ్డి, బంటు వసంత్, కె.శేషు, శ్యాంరావు, నిమ్మ దామోధన్ రెడ్డి, ఖాందేష్ శ్రీనివాస్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి.రామకృష్ణ, ఎండి రహిముద్దీన్, భూసారపు రాజేష్ గౌడ్, చిదిరాల రాణి తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల విద్యార్థులతో అదికారులు సమావేశం..







**అక్షర విజేత గట్టు:**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో అదికారులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైనటువంటి అంశాలు తెలియజేశారు.వీరితోపాటు గట్టు మండల ఎండిఓ, ఎంఆర్ఓ ఎంఈఓ కూడా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు.. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల జరుగుతున్న నష్టాలు ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు మొదలుగా అంశాలపై పలు షార్ట్ ఫిలిమ్స్ డిజిటల్ ద్వారా చూయించి, వాటిని పూర్తిగా క్షుణ్ణంగా వివరించారు. సమావేశపు అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంకకు మరియు గట్టు మండల ఎంపీడీవో ఎంఆర్ఓ ఎంఈఓ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు రెండవ జత ఏకరూప దస్తులను కూడా వారి చేతుల మీదగా అందించడం జరిగింది. అనంతరం పత్తి పొలాలు సందర్శించి పొలం లో పనిచేస్తున్న విద్యార్థులను బడికి రావాల్సింది గా ప్రోత్సహించడం జరిగింది.కార్యక్రమంలో ఏ.ఏ.పీ.సి చైర్మన్ లక్ష్మీ, గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు నారాయణ, రాజేష్ కుమార్, శ్రీకాంత్, సుజాత, లక్ష్మి, శ్రీలేఖలు పాలు పంచుకున్నారు

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**- కోకో వాలీబాల్ విభాగంలో రాణించిన న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు**

**- అభినందించిన ప్రిన్సిపాల్ జయభారత్ రెడ్డి**




**అక్షరవిజేత కోదాడ.**
సూర్యాపేట జిల్లా కోదాడ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి కోకో వాలీబాల్ విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని ప్రధానోపాధ్యాయులు జయభారత్ రెడ్డి అభినందించి మాట్లాడారు... ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. వ్యాయామం చేయటం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ వాడికి బయలుదేరిన మహేశ్వరం గణనాథుడు



**అక్షర విజేత మహేశ్వరం**
మహేశ్వరంలో మండల కేంద్రంలో మహా గణనాథుడికి ఘనంగా వీడ్కోలు, ఏలే శ్రీనివాస్, 15 రోజులు పూజలు అందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడిలో చేరడానికి శ్రీశైలం పుణ్యక్షేతానికి బయలుదేరిన విఘ్నేశ్వరుడు, ప్రతి ఏటా 15 రోజులు పూజలు అందుకున్న , వినాయకుడు, నిమజ్జనానికి శ్రీశైలం బయలుదేరిన, వినాయకుడికి ఘనమైన పలుకుతున్న, ఏలే శ్రీనివాస్,భాను, బాబు,

# చైర్మన్ సీఈవోల మధ్య విభేదాల పోరు..!

**- సీఈఓ పదవి నుండి తొలగించిన చైర్మన్**

**- సీఈవో కావాలనీ సంఘం డైరెక్టర్ల తీర్మానం**

**- ఇద్దరి మధ్య 66 మంది రైతులకు కానీ రుణమాఫీ**







**అక్షరవిజేత కోదాడ.**
సూర్యాపేట జిల్లా కోదాడ మండలం పరిధిలోని ఎర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రుణమాఫీ కానీ 66 మంది బాధిత రైతులు ఆందోళన చేపట్టారు. చైర్మన్, సీఈవోల మధ్య సమన్వాయ లోపంతో తమకు అన్యాయం జరిగిందని రైతులు లబోదిబోమన్నారు. ఇటీవల సీఈఓ ని సస్పెండ్ చేస్తూ సొసైటీ చైర్మన్ వ్యక్తిగత తీర్మానం చేయడం పట్ల రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఈవో హుస్సేన్ సస్పెండ్ చేయడానికి గల కారణాలేంటని రైతులు, డైరెక్టర్లు నిలదీశారు. సీఈఓ సస్పెండ్ ఎత్తివేస్తూ పాలకవర్గం సమావేశం కాగా చైర్మన్ శ్రీనివాసరావు గైహాజరయ్యారు. దీంతో రైతులు ఆవేశంతో సొసైటీ కుర్చీలను ధ్వంసం చేశారు. ఆగ్రహంతో రైతులు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, మంగమ్మ, సైదులు, నాన్ రాజ్, ఆశీర్వాదం, రవీందర్, వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, లతీఫ్, మధు, వర్ధన్ రావు, ఉద్దండు, సుజాత, గంగిరెడ్డి, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు గేదేలు మృతి



**అక్షరవిజేత కోదాడ**
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలో అకాల వర్షానికి ఒక్కసారిగా పిడుగు పడటం వలన రెండు గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. బాధితుడు కొండా ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం శనివారం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ఉరుముల మెరుపులతో కురిసిన వర్షానికి తనకు ఉన్న రెండు గేదలు ఇంటిముందు చెట్టుకు కట్టేయడంతో పిడుగు పడి మృతి చెందినయని తెలిపారు బాధితుడికి పెద్దగా ఆస్తులు లేకపోవడంతో గేదెలపైనే జీవనాధారం కొనసాగిస్తున్నాడు తనకున్న రెండు గేదెలు ఒకేసారి చనిపోవడంతో కన్నీరు పెట్టుకున్నాడు చూడటానికి వచ్చిన ప్రజలు ఎల్లయ్యను చూసి కన్నీరు కార్చారు బాధితుడిని ప్రభుత్వమే అనే విధాలుగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గట్టులో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**అక్షర విజేత గట్టు:**
గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గట్టు లో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ తిమ్మప్ప స్వామి వెంకటేశ్వర స్వామి దేవస్థానములో గాజుల సంతోష్ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీ ఏ సి ఏ చైర్మన్ క్యామా వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. బలహీన వర్గాల ఆశాజ్యోతి కృష్ణమోహన్ రెడ్డి గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా జీవించాలని ఇలాంటి అనేక పదవులు ఎన్నో అధిరోహించాలని ఆకాంక్షించారు. మరియు గద్వాల అభివృద్ధికి ఇంకా కృషి చేయాలని తెలిపారు.

**అంగన్వాడి కేంద్రంలో పలకలు, పండ్లు పంపిణీ.**
గట్టు మండల కేంద్రంలో గద్వాల ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా గట్టు మండల కేంద్రంలో 6 అంగన్వాడీ సెంటర్లకు 150 మంది పిల్లలకు పలకల పంపిణీ కార్యక్రమం చేశారు. తదనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.గద్వాల అభివృద్ధి కొరకు నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజల మంచి కోరి నాయకులు అలాగే అన్ని రంగాల వారికి విద్య పరంగా వైద్య పరంగా విద్యుత్ పరంగా వ్యవసాయపరంగా అనునిత్యం అధికారులతో మాట్లాడుతూ గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ.. రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చెందాలని మరిన్ని పదవులను అధిరోహించాలని కోరుతూ గద్వాల ఎమ్మెల్యే పెద్దలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి. హృదయపూర్వక జన్మదిన తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగ్రామ ఈ కార్యక్రమంలో పీ ఏ సీఏ చైర్మన్ క్యామా వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బజారి, గాజుల సంతోష్, రాజు గౌడ, పుగ్యాల తిమ్మప్ప, ఇటిక ఆంజనేయులు, గోరంట్ల గోవిందు అమరేష్ గౌడ, పెట్రోల్ నాగయ్య స్వామి సిద్దయ్యల ఈరన్న,వీరారెడ్డి, సుదర్శన్ రెడ్డి గంజి వీరారెడ్డి, దిడ్డి గాడి వెంకటేష్,కంగారు తిమ్మప్ప మిలిట్రి లక్ష్మన్న బుజ్జయ్య నాయుడు, చిట్టయ్య, పూగ్యాల పరుశురాముడు, కారంపూడి భీమన్న, వెంకటన్న, జయన్న, హరిజన కర్రెప్ప, పూగ్యల వీరేష్,పూగ్యల నర్సింలు, సిద్దయ్యల ముని గువ్వల నరసింహులు కురువ లక్ష్మన్న, గద్దగుండు తిమ్మప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.





# దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు..



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడుగా, తెలంగాణ ఉద్యమకారుడుగా, న్యాయవాదిగా, నిజాం నిరంతసత్వానికి ఎదురుగా ఉండి న్యాయవాదిగా ప్రజాస్వామ్యవాదిగా ఉద్యమాలు చేసి ప్రజల కోసం ఆలోచించిన మొట్టమొదటి వ్యక్తి నేటి సమాజంలో ఉన్నటువంటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్తడాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి, కూరెళ్ళ కృష్ణ చారి, తూటుపల్లి శ్రీనివాసులు,ముసిని వీరయ్య, గౌరోజు బ్రహ్మాచారి, ముసిని సత్యం,లైబ్రరీ ప్రెసిడెంట్ శారద తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ అన్నారపు నాగరామాచారి జన్మదిన వేడుకలు

అక్షర విజేత ఖమ్మం :-

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ అన్నారపు నాగ రామాచారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . బీసీ యువజన సంఘం నాయకులు సంక్షేమ సంఘం నాయకులు మరియు విద్యార్థి సంఘాలు అందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం లో పిండి పోలు రామ్మూర్తి , పోతగాని రమణ , మోడం పాపారావు , మహేష్ , అరుణ్ , వంశీ , రవికుమార్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .



# మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు వేడుకలు





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

రెబ్బెన మండల కేంద్రంలో జన హృదయనేత మంచిర్యాల శాసనసభ్యులు, పెద్దలు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు రఘుపతి రావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు కరోనా సమయంలో ప్రజలకు ఆక్సిజన్ సిలిండర్లు సరఫరా ఇతర అనేక సేవ కార్యక్రమాలు ప్రజలకు అందించారు అని కాంగ్రెస్ నేతలు గుర్తు చేశారు రెబ్బెన,ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ మసాడి చరణ్ టౌన్ అధ్యక్షుడు వనమాల మురళీ సీనియర్ నేత గౌడ్ సంఘం జిల్లాఅధ్యక్షుడు మోడెం సుదర్శన గౌడ్, మోడెం చిరంజీవి గౌడ్ మాజీ ఎంపీటీసీ కోవూరి శ్రీనివాస్ అజ్మీర అశోక్,గుడి మాజి చైర్మన్ వెంకటేశం చారి మాజి ఉపసర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్,గుగ్లాత్ రవి,గాజుల రవీందర్ రత్నం ఆనంద్ రావు,జహీర్ బాబా,నాసిర్ ఉస్మాసి,ఇందురి తిరుపతి డో%శీ%గ్రీ తిరుపతి మోడెం రాజగౌడ్ ఉమేష్ అజ్మీర గోపాల్ తణుకు మురళీ ఇగురపు రమేష్,సతీష్ జైస్వాల్ సంజీవ్ జైశ్వాల్ గుడిసెల వినేయ్ దుర్గం నందు రాజ్కుమార్ పాల్గొన్నారు

# కళ్ళుండి చూడలేని కబోదులారా.. కళ్ళు తెరవండి



అక్షర విజేత ఎర్రుపాలెం:

ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో ఎంతో అనుభవం గల సహచర మంత్రుల సమన్వయంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పది నెలలు కూడా నిండని సమయంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కనుగొణంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీని చేసి నిరూపించుకోవటమే నిదర్శనమని ఇది దొరల ప్రభుత్వం కాదు అని మాది ప్రజా ప్రభుత్వం అని నిరూపితమైందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అలవిమాలిన హామీలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచి రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా చేసిన ఘనత మీది కాదనీ దుయ్యబట్టారు. లక్ష రూపాయల రుణమాఫీకి 5 సంవత్సరాల కాలపరిమి తీసుకొని నేడు మా ప్రభుత్వం ఒకే విడతగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, ఆడపడుచులకు ఉచిత బస్సు సౌకర్యం,ప్రతి గృహానికి 200 యూనిట్స్ ఉచిత కరెంటు వంటి హామీలను అమలు చేసిన ఇవన్నీ మీ కళ్ళకు కనబడలేదా? కళ్ళుండి చూడలేని కబోదులారా కళ్ళు విప్పారంగా తెరచి చూసి నిజాలను మాట్లాడండి అని ఎద్దేవా చేశారు. అతి త్వరలో ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు,మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేసి తీరుతామని, మరెన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యాలా ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు.విమర్శలు మాని ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేసి మీ గౌరవాన్ని కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు శనివారం ఓ ప్రకటనలు తెలిపారు

# భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు

అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.సర్వాంగ అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ముత్యాల కవచలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పొంగలిచేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నివేదన చేసి మొక్కులు తీర్చుకున్నారు.పద్మావతి అమ్మవారి ఆలయ అర్చకులు మాట్లాడుతూ. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పద్మావతి దేవి ఆలయాన్ని దర్శించుకుంటే సకల భోగములు అష్టైశ్వర్యములు సిద్ధిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



# జోనల్ గేమ్ కు యూనివర్సల్ విద్యార్థులు ఎంపిక



అక్షర విజేత తల్లాడ:

ఈ నెల 19,20 తారీఖున డాన్ బాస్కో పాఠశాల నందు జరిగినటువంటి మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీల ఎంపిక లో స్థానిక యూనివర్సల్ పాఠశాల కు చెందిన 13 మంది బాలికలు 11 మంది బాలురులు ఎంపిక అయ్యారు. దివ్యశ్రీ(వాలీబాల్ సీనియర్స్) అనుశ్రీ(కబడ్డీ సీనియర్స్) శైలజ( ఖో ఖో సీనియర్స్ ) జిగీష (ఖో ఖో జూనియర్స్) గౌతమి( ఖో ఖో జూనియర్స్) వేదవతి (ఖో ఖో జూనియర్స్ ) భార్గవి (కబడ్డీ జూనియర్స్ ) శ్రీజ (షాట్ పుట్ జూనియర్స్ ) భార్గవి. 100 మీటర్స్ రన్నింగ్, జిగీష (లాంగ్ జంప్ జూనియర్ ) భార్గవి లాంగ్ జంప్ జూనియర్స్, కీర్తి . లాంగ్ జంప్ సీనియర్స్ ఎంపిక అయ్యారు. బాలుర విభాగం లో గోపిచంద్ . వాలీబాల్ సీనియర్స్) హరిదీప్ (కబడ్డీ సీనియర్స్) జహీర్ . కబడ్డీ సీనియర్స్) అరవింద్ (ఖో ఖో సీనియర్ )కౌశిక్ . ఖో ఖో సీనియర్,వెంకట్ సాయి రెడ్డి . ఖో ఖో జూనియర్స్, జగత్ సాయి.కబడ్డీ జూనియర్స్,మహేష్ వాలీబాల్ జూనియర్స్,అఖిల్ . వాలీబాల్ జూనియర్స్ ,హరిదీప్ .లాంగ్ జంప్ సీనియర్, 100 మీటర్స్ సీనియర్ లో ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి ఈనెల 24,25 వ తారీకు జరిగే నాలుగు మండలాల స్థాయి క్రీడలకు వీరు ఎంపికవడం చాలా గర్వకారణంగా మరియు ఆనందంగా ఉందని, ఎంపికైనటువంటి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ టీ కె ప్రసన్నన్, పి ఇ టీ నాగేశ్వర్, మోహన్, యాకుబ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లాడ మండలంలో రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్ పర్యటన రాయల రాము నివాస నందు చేనేటి విందు

అక్షర విజేత తల్లాడ:

తల్లాడ మండలంలో శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ పర్యటించారు. కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం రాయల రామునివాసం నందు జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో తుమ్మల యంగేందర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాయల నరసింహారావు, రాయల రాము తుమ్ముల యంగేందర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలో రాజకీయ పరిస్థితుల గురించి కొద్ది సేపు అక్కడ చర్చించారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు వద్ద సరికొండ రమణమ్మను తమ్ముల యుగేదర్ పరామర్శించారు. అన్నారుగూడెం గ్రామంలో గోవిందు రోశమ్మ ఇటీవల మరణించారు అక్కడికి వెళ్లి రోచమ్మ కుమారులు గోవింద్ శ్రీనివాసరావు ను పరామర్శించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో శీలం కృష్ణారెడ్డి ఇటీవల మరణించారు శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగేందర్ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ,రాయల రాము, దుండేటి వీరారెడ్డి ,మారెళ్ళ లక్ష్మణ్ రావు ,జక్కపుడి కిషోర్, అనుములు బుజ్జి సాగర్ ,దీవెళ కృష్ణయ్య .తుమ్మలపల్లి రమేష్ ,సామినేని అప్పారావు, తుమ్ములు యువసేన నాయకుడు ఆళ్ల రాజా .విష్ణు, నరసింహారావు దుండేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు





# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం

# అధికారులకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ దిశానిర్దేశం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోని తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శనివారం సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే నెల అక్టోబర్ నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తేనున్న నేపథ్యంలో, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ సీజన్ లో సుమారు 4.10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని, 11.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా వేశామన్నారు. ఇందులో సన్న రకం ధాన్యం అత్యధికంగా 85 శాతం ఉందన్నారు. రైతులు తమ సొంత అవసరాల కోసం, ఇతర ప్రైవేట్ వ్యాపారులకు విక్రయాలు జరిపే ధాన్యాన్ని మినహాయిస్తే, ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 480 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ధాన్యం దిగుబడులు చేతికందే సమయానికి కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. ధాన్యం సేకరణలో ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ





ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం రమేష్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగూబాయి, డీపీఎం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారం తీసుకోవాలి

# నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
ప్రతి ఒక్కరు సమతుల్య (పోషక) ఆహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. పోషణ మాసం సందర్భంగా డిచ్ పల్లి ప్రాజెక్ట్ లో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ పోషకాహారం అనగా సమతుల్య ఆహారం తీసుకోవాలని, అంగన్వాడీ టీచర్స్ యొక్క సేవలు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, అంగన్వాడీ కేంద్రాలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లులు, పిల్లలు పాల్గొని శ్రీమంతాలు, అక్షరాబ్యాసం, అన్న ప్రాసన వేడుకలు నిర్వహించడం జరిగింది. ప్రీ స్కూల్ పిల్లల ద్వారా నిర్వహించిన ప్రీ స్కూల్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు సూదాం లక్ష్మీ, తారా చంద్ నాయక్, జిల్లా జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్ బీ, జిల్లా ఆరోగ్య శాఖాధికారి రాజశ్రీ, సీడీపీఓ స్వర్ణ లత, డిచ్ పల్లి మండలం నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆఫీసర్ సంతోష్, అంగన్వాడీ సూపర్ వైజర్లు మమత, బుజ్జి, రాధా లక్ష్మీ, సరిత సునీత, శోభ, వరలక్ష్మి, ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, లబ్దిదారులు, డీహెచ్ఈడబ్ల్యూ జిల్లా సమన్వయకర్త స్వప్న, ఐటి ప్రకాష్, పోషణ్ అభియాన్ సమన్వయ కర్తలు, యన్ రాంబాబు, రంజిత్ పాల్గొన్నారు.





# అన్నారుగూడెంలో పోషక మాస ఉత్సవాలు.

**అక్షర విజేత తల్లాడ:** తల్లాడ మండలం అన్నారుగూడెం లోని అంగన్వాడి కేంద్రం ఐదు లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అన్నారుగూడెం సెక్టార్ సూపర్వైజర్ కె.సత్యావతి పోషకాహారం ప్రయోజనాల గురించి గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించారు. వయసుకు తగ్గ ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇమ్మడి పద్మ, ఆర్. సైదమ్మ, పి. కోటేశ్వరి, కె. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**
రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్ శనివారం నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లా కోర్టు భవన సముదాయంలో న్యాయాధికారులతో హైకోర్టు జడ్జి జస్టిస్ కె.సురేందర్ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అంతకు ముందు ఆయన స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా, జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అంతకుముందు హైకోర్టు న్యాయమూర్తి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.





# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య

**అక్షర విజేత గజ్వేల్ :**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి ఎస్సీ కాలనీలో ఇటీవల రాజంగారి కిష్టమ్మ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మర్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిని ప్రభాకర్, మల్లేశం, నర్సింలు, బాలేష్ ,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని

## కలసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**అక్షర విజేత, నిజామబాద్ ప్రతినిధి :**
హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# మాజీ సీఎం జగన్ దిష్టి బొమ్మ దగ్ధం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం తయారీలో పశువుల కొవ్వు, కల్తీ నూనెల వినియోగం జరిగినట్టుగా రిపోర్టులు వచ్చినందున ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నగరంలోని హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి హిందూ దేవాలయాలను హిందూ దేవాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కుట్రలు పన్నాడని దేవాలయాలను ధ్వంసం చేయడం, దేవుడి రథాలను దహనం చేయడం, దేవాలయాల స్థలాలను చర్చిలకు రాసి ఇవ్వడం వంటి ఎన్నో దుర్మార్గాలకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. ఒక్కొక్కటిగా అతని పాపాలు ఇప్పుడు బయటకు వస్తున్నాయని, ఇంతటి అరాచకానికి పాల్పడ్డ వ్యక్తి భూమి మీద బతకడానికి వీలులేదని, అందుకే అతను చేసిన దుర్మార్గపు పనులన్నింటినీ సాక్షాలతో సహా నిరూపించి బహిరంగ ఉరితీయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కూడా తాము లేఖలు రాయబోతున్నట్టు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కిషన్, మురారి, బంటు ప్రవీణ్, చైతన్య కులకర్ణి, స్వామి, నాని, హిందూ సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడవటూర్ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో
# హుండీల లెక్కింపు

**అక్షర విజేత బచ్చన్నపేట :**
బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామంలోని స్వయంభు సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీల లెక్కింపు జరిగింది.హుండీలు విప్పగా రూపాయలు 4,32,198, అక్షరాల నాలుగు లక్షల ముప్పైరెండు వేల నూట తొంబై ఎనమిది రూపాలు వచ్చినవి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ఎం .వెంకటలక్ష్మి , దేవాలయ కార్య నిర్వహణ అధికారి చిందం వంశి , ఆలయ ప్రధాన పూజారి ఓం నమః శివాయ మరియు అర్చకులు మరియు సిబ్బంది మరియు శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి వారు పాల్గొనడం జరిగింది.



# స్టోరీ.కబ్జా కోరల్లో అలీ చెరువు....

## యదేచ్చగా ఎఫ్టిఎల్, బఫర్లో అక్రమ బిల్డింగ్ల నిర్మాణం.

## పై అధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటాం...ఇరిగేషన్ ఏఈ శారద.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం కాగజ్ ఘాట్, ఆగపల్లి పరిధిలోని 25 ఎకరాల ఆలీ చెరువు కబ్జా కోరల్లో చిక్కుకు పోయింది. చుట్టు ప్రక్కల ప్రాంతాల రైతులకు, ప్రజలకు జీవనోపాధిగా ఉన్న ఈ చెరువు రోజు రోజుకు కుచించుకుపోతోంది. హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉండడం, భూముల ధరలు పెరుగుతుండడంతో అక్రమార్కులు ఈ చెరువుపై కన్నేశారు. ఎన్ఆర్ డెవలపర్స్ అలీ చెరువును అక్రమించి వీల్లలు, బిల్డింగులు నిర్మించారు. రిసార్ట్ తో పాటు పెద్ద ఎత్తున వీల్లాలు నిర్మిస్తున్న ప్రభుత్వ శాఖలు ఏదో ఒక మాట చెప్తూ కాలం గడుపుతున్నాయి. అయితే వాస్తవానికి అలిచెరువు అక్రమణపై ఈ ఏడాది ఏప్రిల్ 24న పోలీసులకు నీటిపారుదల శాఖ ఫిర్యాదు చేసింది. చెరువు ఎఫ్టిఎల్, బఫర్ పరిధిలో ఎన్ ఆర్ డెవలపర్స్ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, కావున తగిన చర్యలు తీసుకోండి అని స్పష్టంగా ఇరిగేషన్ అధికారులు మంచాల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ సైతం నెంబర్ 110/2024 తో నమోదయింది. అయినా గాని ఇప్పటివరకు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎఫ్టిఎల్ నిర్దారణ జరిగిన అలీ చెరువు ఎఫ్ టి ఎల్ నిర్ధారణను ఎన్ఆర్ డెవలపర్స్ ప్రశ్నిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు ఎఫ్.టి.ఎల్ నిర్ధారించాలని చెప్పింది తప్ప అక్రమ నిర్మాణాలపై స్టే ఇవ్వలేదు దీంతో నీటిపారుదల శాఖ మరోసారి అధికారికంగా ఎఫ్టిఎల్ ను నిర్ధారించే ప్రక్రియ నిర్వహిస్తే సరిపోతుంది. కానీ నీటిపారుదల శాఖ ఆ పని చేయదు. అలీ చెరువు కబ్జా జరిగిందని రుజువైనా



కానీ రెవెన్యూ శాఖ నుంచి లేఖ రావాలని పోలీస్ శాఖ భీష్మించుకుని కూర్చున్నది. ఇలా ఎవరికివారు అలీ చెరువు ఆక్రమణ విషయాన్ని పక్కకు నేడుతూ కాలం గడుపుతున్నారు. కబ్జా ఆక్రమణ పై వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కబ్జాలను తొలగించి చెరువును కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఆలీ చెరువు కబ్జా జరిగిందని విషయంపై మంచాల ఇరిగేషన్ ఏఈ శారద వివరణ కోరగా అలీ చెరువు కబ్జాకు గురైన మాట వాస్తవమేనని అక్కడ ఎఫ్టిఎల్ బఫర్ జోన్లో బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నందున గతంలో పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని, పై అధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామన్నరు.

## పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమీషనర్

# గోల్కొండ నర్సయ్య

**అక్షర విజేత గజ్వేల్ :**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పాండవుల చెరువు వద్ద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించి మానవహారం కూడా చేయించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి .రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటలు పాటు శ్రమదానం చేయాలని, తడి పొడి చెత్తను వేరుచేసి ప్రతి వార్డులోని వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని, స్వచ్ఛతపై ప్రచారాన్ని నిర్వహించాలని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పరిశుభ్రత కోసం పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. అలాగే చెత్తను రోడ్డుమీద కానీ మురికి కాలువలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిల్వ ఉన్నట్లయితే విష జ్వరాలు మలేరియా, డెంగు, లాంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య, వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్,కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, మామిడి విద్యారాణి శ్రీధర్, ఉప్పల మెట్టయ్య, బొగ్గుల చందు, కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, మెప్మా అధికారి సరిత, మున్సిపల్ ఆఫీసర్లు, జవన్లు, ఆర్పీలు ,మున్సిపల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.








# క్రీడల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య స్కూల్...

# ఎంఈఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :** విద్యతోపాటు క్రీడల్లో కూడా సత్తా చాటుతున్న ఏకైక పాఠశాల శ్రీ చైతన్య సెయింట్ పిటర్స్ అని ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి అన్నారు.జగదేపూర్ మండలం లోని తీగుల్ గ్రామంలో జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలలో సీనియర్ బాలికల కబడ్డీ పోటీలో ప్రథమ స్థానం లో గెలుపొందారు. సీనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో గెలుపొందారు, జూనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో రెండవ స్థానంలో గెలుపొందారు. వీరిని తీగుల్ పాఠశాల హెచ్ఎం మరియు చైతన్య పాఠశాల హెచ్ఎం మరియు వివిధ పాఠశాల హెచ్ఎంలు వివిధ పాఠశాల పీఈటీలు మరియు చైతన్య స్కూల్ ఉపాధ్యాయ బృందం వీరితోపాటు ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. విద్యార్థులు పేదరికన్ని అధిగమించి విద్యలో రాణించాలనిప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. కష్టపడి తాము అనుకున్న రంగాల్లో రాణించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సొంత ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తూ మారుమూల ప్రాంతంలో అత్యుత్తమ విద్యార్థులను తయారు చేస్తున్న సదరు విద్యాసంస్థల సేవలు అభినందనీయమని ఉదయ భాస్కర్ రెడ్డి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు చదువే ఆయుధం -ఇంటర్ విద్య అధికారి రవికుమార్














**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
విద్యార్థిలకు చదువే ఆయుధమని, దాంతో దేనినైనా జయించవచ్చని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమల పూడి రవికుమార్ అన్నారు. శనివారం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో గాను మొదటి సంవత్సరంలో చేరిన నూతన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోనే మంచి ఫలితాలు సాధించే పేరున్న బాలికల జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి మరింత ఉత్సాహంగా చదువుతూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులకు మంచి విద్యాబోధన చేస్తున్న అధ్యాపకుల బృందాన్ని అభినందించారు. కళాశాలలో ఉర్దూ, తెలుగు, ఇంగ్లీష్ మీడియం, ఒకేషనల్ గ్రూపులలో సుమారు 1200 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారని, ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ఆధ్వర్యంలో కళాశాల మరింత అభ్యున్నతికి చేరుకుంటుందని ఆయన ఆకాంక్షించారు. అధ్యాపకులు, సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. కళాశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రయోగశాలను, పరికరాలను, లైబ్రరీ ప్రతి విద్యార్థిని వినియోగించుకొని మంచి పరిజ్ఞానాన్ని సంపాదించాలని ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ ఇంటర్ విద్య విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉండాలని నిర్ణయిస్తుందని, అందుకే ఈ కళాశాల స్థాయిలోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ప్రతి అంశాన్ని, విషయాన్నీ క్షుణ్ణంగా అర్థం చేసుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ఎల్లవేళలా అధ్యాపకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన చదువుతో పాటు నృత్యాలు, పాటలు, క్రీడలు అదే స్థాయిలో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, నిజామాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఖాలిక్, ఆర్మూర్ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విజయానంద రెడ్డి, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, నిజామాబాద్ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నరసయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించాలి

**అక్షర విజేత గజ్వేల్ :**ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులను నియమించాలని మర్కుక్ పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్ రావు ప్రధాన కార్యదర్శి కుమార్ అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలోని శనివారం రోజున విలేకరుల సమక్షంలో పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందని అన్నారు. అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించాలని అన్నారు. కాలం చెల్లిన 2015 నాటి రేషనలైజేషన్ నిబంధనలను అమలు చేయాలని 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు,60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అనే నిబందనతో ప్రాథమిక పాఠశాలలు ఏ విధంగా బలోపేతం చేయాలో అధికారులే సూచించాలి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లుగా భావించవలసి వస్తుంది అని,ఏది ఏమైనా ఈ ఉత్తర్వులు ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. ప్రాథమిక పాఠశాలలకు సంఖ్యతో సంబంధం లేకుండా 50 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ముగ్గురు ఉపాధ్యాయులను, 50 నుండి 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించవలసినదిగా ఎమ్మెల్సీ రఘోత్తం





రెడ్డిని, రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి కి విన్నపించడం జరుగుతుందని అన్నారు.తక్షణమే ఈ విషయంపై స్పందించి తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి కి కమిషనర్ కి రిప్రిజంటేశన్ చేయవలసినదిగా కోరుతున్నామని, ప్రాథమిక పాఠశాలలకు ఈ ఉత్తర్వుల అమలు సహేతుకముకాదు కాబట్టి దీనిని ఉపసంహరించుకోవాలని మర్కుక్ పి ఆర్ టి యు మండల శాఖ పక్షాన కోరుతున్నామని అన్నారు.

# మున్నేరు వరద బాధితులకు కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు చీరల పంపిణీ

**అక్షర విజేత ఖమ్మం :-**
స్థానిక మంచి కంటి నగర్ బొక్కల గడ్డ ప్రాంతంలో 47వ డివిజన్ లో మాటేటి అరుణా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 3000 మంది మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. కార్పొరేటర్ మాటేటి అరుణా నాగేశ్వరరావు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది.సర్వస్వం కోల్పోయిన మా డివిజన్ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు ఏ కష్టం వచ్చినా రాత్రనక పగలనకా ప్రతి కార్యక్రమంలో అందుబాటులో ఉంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు చిన్నం మల్లేశం మాటేటిరాకేష్,సైదులు,యాదగిరి,దయాకర్,చిట్యాలశివరాం,షరీఫ్,పాషా,శ్రీకాంత్,శివ, గుంజా వెంకటేష్,వీర నజీర్ ఉమ్మినేని శ్రీను,ఖాసిం తదితరులు పాల్గొన్నారు.





# టామ్ కాం ఆధ్వర్యంలో ఉద్యోగ ఇంటర్వ్యూలు

**అక్షర విజేత, నల్లగొండ ప్రతినిధి:**
తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టాం కాం) ఆద్వర్యం లో జర్మనీలోని లాజిస్టిక్స్, టెక్నికల్, హాస్పిటాలిటీ మరియు ఫుడ్ టెక్నాలజీ వంటి రంగాలలో అస్బిల్ డంగ్ ప్రోగ్రాంలకు పెయిడ్ అప్రెంటిస్ షిప్ కమ్ జాబ్స్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. ఈ ప్రోగ్రామ్ లో 2 నుండి 3 సంవత్సరాల పాటు స్టైఫెండ్ తో కూడిన అప్రెంటిస్ షిప్ అందించడమే కాకుండా శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగం కల్పిస్తూ ఆకర్షణీయమైన జీతం పొందే అవకాశాన్ని కల్పిస్తారని జిల్లా ఉపాది కల్పనా అధికారి యన్.పద్మ తెలిపారు.ఈ ఉద్యోగాల అర్హత పొందేందుకు అభర్థి 28 సంవత్సరాల వయస్సు లోపల ఉండాలి. 12వ తరగతి లేదా డిప్లొమా లేదా పట్టభద్రత 60శాతం కంటే ఎక్కువ మార్కులతో పూర్తి చేసి ఉండాలి. కొత్తవారు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చు.ఆసక్తి గల మరియు అర్హత గల అభ్యర్థులు వెబ్ సైట్ లేదా ఫోన్ నెంబర్ 8125251408/9100798204 లని సంప్రదించాలని తెలిపారు.

# చండూరు గాంధీజీలో ఘనంగా రెయిన్బో డే వేడుకలు

**అక్షర విజేత, చండూరు :**
చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మధ్యాహ్నం ఒక వినూత్న కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా నర్సరీ విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు, అందమైన ముద్దుగుమ్మల రూపంలో ఇంద్రధనస్సు ఆకారంలో ఏడు రంగుల దుస్తులు ధరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి మనిషి జీవితంలో ఒక భాగం అని, ప్రకృతికి మన జీవితంతో విడదీయలేని అనుబంధం ఉంది అని, ఇంద్ర ధనస్సులో ఉన్న ఏడు రంగులు కలిస్తే వచ్చే రంగు తెలుపు అని, ఇది శాంతికి, స్వచ్ఛతకు చిహ్నమని అన్నారు. ఇంద్రధనస్సు మానవ జాతికి నూతన ఉత్సాహం, ఉత్తేజం ఇస్తుందని, ఈ ఇంద్ర ధనుస్సు లా విద్యార్థుల భవిష్యత్తు కూడా ఉజ్వలంగా, రంగుల మయంగా, స్ఫూర్తిదాయకం కావాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి , ఇంచార్జి కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, విజయకుమారి మరియు ఇతర అధ్యాపక బృందం,తల్లిదండ్రులు












# మహిళలు చదువుల్లో ఎదగాలి

## మహిళ రక్షణకు ఉన్న చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

- కొమరవెల్లి లో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యార్థినీల శిక్షణా తరగతులు
- తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీల విద్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు

**అక్షర విజేత, కొమరవెల్లి:**
సమాజంలో మహిళలు వివక్షకు గురైతున్నారని సమాజం అభివృద్ధి కావాలంటే మహిళ చదువు అభివృద్ధి అయితేనే సమూలంగా సమాజాభివృధి చెందుతుందని అరకంగా పాలకులు మహిళ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. కొమరవెల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యార్థీనీల శిక్షణా తరగతులు శనివారం రోజు నుండి ప్రారంభం అయ్యాయి. ప్రారంభ సూచికంగా ఎస్ఎఫ్ఐ లక్ష్యాలైన "స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం" జెండాను రాష్ట్ర విద్యార్థీల కన్వీనర్ ఎం పూజ ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం మమత, సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఈ కాలంలో అమరులైన అమరవీరులకు రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ ఎం మమత సంతాప తీర్మాణాని ప్రవేశ పెట్టారు. అనంతరం రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ అధ్యక్షత జరిగిన ప్రారంభ సభలో రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లడుతూ రాష్ట్రంలో మహిళ విద్యను అభివృద్ధి చేయాలని, దానికోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా యూనివర్శిటీకి నిధులు ఇచ్చి రాష్ట్రంలో బాలికలవిద్యను అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలు, విద్యార్థినీలపై దాడులు అగడం లేదన్నారు. నిర్భయ చట్టం వచ్చినా క్రూరమైన దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళలు రక్షణకు కోసం కఠినమైన చట్టాలు అమలు చేయాలని అన్నారు. సైంటిఫిక్ టెంపర్ తో బిజెపి విధానాలపై విద్యార్థినీలు పోరాడాలి: విజ్ఞాన దర్శిని రాష్ట్ర కన్వీనర్ టి. రమేష్. అనంతరం మొదటి పూట "వైజ్ఞానిక ఆలోచన" అనే క్లాసును విజ్ఞాన దర్శిని రాష్ట్ర కన్వీనర్ టి రమేష్ భోధించారు. బిజెపి నేడు మనువాద సిద్దాంతాన్ని అమలు చేస్తూ మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూస్తోందని, ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ఎన్ఇపి తీసుకుని వస్తుందని, మళ్ళీ మూఢనమ్మకాలు తీసుకుని వస్తుంది. విద్యలో వాస్తు శాస్త్రం, జోతిష్యశాస్త్రం, లాంటివి తీసుకుని వచ్చే కుట్ర చేస్తోందని దీనికోసం విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్ తో పని చేయాలని కోరారు. అనంతరం మహిళా సాధికారత అనే అంశంపై రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ ఎం మమత భోధించారు. మహిళలు చట్టాలు – అవగాహన అనే అంశంపై రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ భోధించారు. ఈ శిక్షణా తరగతులలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్స్ రమ్య, దీపికా, రాష్ట్ర గర్ల్స్ నాయకులు మానస, అమూల్య, ప్రసూద, రక్షిత, అక్షీత, స్పందన, సుష్మ, అంజలి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ,చాపిలె సాయి కృష్ణ, ఆకారపు నరేష్, లెనిన్, యార ప్రశాంత్, సిద్దిపేట జిల్లా నాయకులు తాడూరి భరత్, ప్రవీణ్, బత్తుల అభి, సంతోష్, మదు, షారుక్, అంజలి తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న ఎస్టి కార్పోరేషన్ రుణాలను తక్షణమే మంజూరు చేయాలిగిరిజన సమాఖ్య డిమాండ్.

**అక్షర విజేత ఖమ్మం :-**
పెండింగ్ లో ఉన్న ఎస్టి కార్పోరేషన్ రుణాలను తక్షణమే మంజూరు చేయాలని, ప్రైవేటు రంగంలోను గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి డిమాండ్ చేశాడు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మంజిల్లా సమితి సమావేశం బాబోత్ భరత్ అధ్యక్షతన శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేయాలని ఇతర రంగాలకు కేటాయించడం సరికాదన్నారు. గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని, విద్య, భూ, ఉపాధి హక్కులను కల్పించడంలో పాలక వర్గాలు విఫలమవుతున్నాయన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక మూల గిరిజనులపై ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన ఆరోపించారు. మతోన్మాదుల వల్ల ప్రమాదం పొంచి ఉందని గిరిజన సమాఖ్య కార్యకర్తలు చైతన్యవంతులై సంఘాన్ని ఐలోపేతం చేయడంతోపాటు హక్కుల కోసం పోరాడాలని మహ్మద్ మౌలాగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు పాల్తియా శ్రీను, గుగులోత్ శ్రీనివాస్, బానోత్ రాంబాబు, బానోత్ జగన్, భూక్యా రవీందర్, శేఖర్, భూక్యా నాగరాజు, బానోత్ దేవా, బానోత్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# మోర్తాడ్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆదర్శప్రాయులు

**అక్షర విజేత, ఆర్మూర్ :**
బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛత సేవ కార్యక్రమాల ముగింపుకు ముఖ్య అతిథులుగా మోర్తాడ్ మండల ఎంపీడీఓ తిరుమల, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జక్కం అశోక్, కడపటి రాజేశ్వర్, జిపి జూనియర్ అసిస్టెంట్ అశోక్ లు, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15రోజులుగా మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రిన్సిపల్ టి. పెద్దన్న, వైస్ ప్రిన్సిపల్ భూపతి, అధ్యాపక బృందం సభ్యులు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అంతేకాకుండా మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో, విద్యార్థిని, విద్యార్థులు, విద్య, క్రీడలలో రాణిస్తూ, గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రత, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు, మురుగు కాల్వల శుభ్రం చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందంతోపాటు, విద్యార్థిని, విద్యార్థులు ఇతర కళాశాలలకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. జిపి జూనియర్ అసిస్టెంట్ అశోక్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు, నోటుబుక్కులు, పెన్నులు, అందజేశారు. ఈ సందర్భంగా మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలుంటే వాటిని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, కళాశాల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపల్, భూపతి. అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.





## అర్హులైన వారికి సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేత



**అక్షర విజేత, నందిపేట్ :** డొంకేశ్వర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో భాగముగా మహాలక్ష్మి పథకం క్రింద సిలెండర్ సబ్సిడీ 500 రూపాయలకు సంబందించిన సబ్సిడి పత్రాలను అర్హులయినా వారికీ ఇంటింటికి వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిసెరమ్ భూమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగుల గోపి, సేవాదళ్ మండల అధ్యక్షులు గంగుల గంగాధర్, గ్రామ అధ్యక్షులు గోపి గౌడ్, మండల నాయకులు సుంకరి నాగరాజు, నాయకులు ముకేశ్ యాదవ్, బార్ల రవీందర్ రెడ్డి, బార్ల గంగారెడ్డి, నాయకుడి రవీందర్, గుద్దేటి రామకృష్ణ లబ్దిదారులు పాల్గొన్నారు.

## రైతులు నివారణ చర్యలు చేపట్టాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** వరి పంటకు తెగుళ్లు సోకకుండా వెంటనే రైతులు నివారణ చర్యలు చేపట్టాలని మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి ఏఓ హరీష్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో పలువురు వ్యవసాయ రైతుల వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు బ్యాక్టీరియా ఎండు ఆకు తెగుళ్లు, మరి సూడి దోమ సోకుతుందని, రైతులు వెంటనే తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేసి స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు మనోజ్, రాజేష్, సునీల్, ఏఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ అలైన్మెంట్ కొనసాగించాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా నుంచి ఎన్. హెచ్63 రోడ్డు జగదల్పూర్ వరకు 2021 ఆమోదించిన రోడ్డు విస్తరణ అలైన్మెంట్ కొనసాగించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు వి. ప్రభాకర్ దేవరంల డిమాండ్ చేసారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని చార్ బాయ్ బీడీ ఫ్యాక్టరీ ఆవరణలో ఎన్. హెచ్63 బాధితులతో కామ్రేడ్ కిషన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అందరి ఆమోగ్యంతో 63 జాతీయ రహదారి వెడల్పు కార్యక్రమానికి ఆమోదించడం జరిగిందని, ఈ నేపథ్యంలోనే గ్రామపంచాయతీ లేఔట్ కూడా రెండు వైపులా 100 ఫీట్లు వదిలిపెట్టి లే-అవుట్ కూడా ఆమోదించడం జరిగిందన్నారు. పాత డిజైన్ మూలంగా కేంద్ర ప్రభుత్వానికి ఖర్చు కూడా తగ్గుతుందని అన్నారు. కానీ ఒక్కరిద్దరి స్వార్థం కోసం రాజకీయ ఒత్తిడితో నూతన డిజైన్ అలైన్మెంట్ ని రూపొందించి 6000 మంది బీడీ కార్మికుల ఉపాధిని కోల్పోయే విధంగా నిర్మించుకున్న చార్ భాయ్ ఫ్యాక్టరీ పక్కా బిల్డింగును తోపాటు ఇప్పటికే మూడుసార్లు రైతులు తమ భూములను వరద కాలువ రైల్వే నిర్మాణం జాతీయ రహదారికి ఇచ్చి నష్టపోయిన రైతులకు మరో దెబ్బ ములిగే నక్క పై తాటి పండు పడ్డట్లు నూతన అలైన్మెంట్లో వ్యవసాయ భూములు సైతం కోల్పోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. అందుకని నూతన అలైన్మెంట్ డిజైన్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షురాలు సత్యక్క మాట్లాడుతూ రాజకీయాల ఒత్తిడితో పాత డిజైన్ ని రద్దు చేసి కొత్త అలైన్మెంట్ నిర్మించడం సరికాదని బీడీ కార్మికుల ఉపాధి కూడా కోల్పోవాల్సి వస్తుందని అందుకని వెంటనే నూతన అలైన్మెంట్ రద్దుచేసి పాత లైన్మెన్ పునర్దించాలని లేనియెడల రోడ్ల పనుల్ని సైతం అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, అఖిల భారత ప్రగతిశీలవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అశోక్, ఆనంద్, వందలాదిమంది బీడీ కార్మికులతో పాటు బీడి ఫ్యాక్టరీ మేనేజర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు-

# ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం

**అక్షర విజేత ఖమ్మం :-**
లకారం ట్యాంక్ బండపై ఉన్న స్వర్గీయ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు , తెలంగాణ తొలి దశ , మలిదశ పోరాట వీరుడు తెలంగాణ రాష్ట్రం కోసం , మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా రాజీనామా చేసిన , తెలంగాణ జాతిపిత , పద్మశాలి ముద్దుబిడ్డ అని నాయకులు కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు , ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండలరావు , యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి ఇంజమూరి సంధ్యారాణి , గుడ్ల శీను , రచ్చ శీను , మసనం శివ , పంతంగి అశోక్ , పారుపల్లి



సత్యనారాయణ , మసనం సీతారామయ్య , బోగా గిరి , జీవీర్ , పాపారావు , కుసుమ రాము , జెల్లా రామ్మూర్తి , యలగందుల సత్యనారాయణ , స్వర్గం పుల్లయ్య , దాసరి వెంకటేశ్వర్లు , గుర్రం కవి తదితరులు పాల్గొన్నారు .

## సి ఎం అర్ ఎఫ్ చెక్కుల నిరుపేద కుటుంబంలకు ఆర్థిక బరోసాఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**
ఆరోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కులను ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి శనివారం క్యాంపు కార్యాలయంలో కల్లేర్, మానూర్, సిర్గాపూర్, నారాయణఖేడ్ మండలాలకు సంబంధించిన సి ఎం అర్ ఎఫ్ చెక్కులు నిరుపేద కుటుంబంలకు ఆర్థిక బ రోసాను ఇస్తున్నాయని అన్నారు. అనంతరం 54 చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేతన అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులను అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం సేవలు ఉన్న హాస్పిటల్లో వివిధ వ్యాధులకు సంబంధించిన సేవలు వినియోగించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా



అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకం వినియోగించుకొని ప్రతికుటుంబం ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, టాయర్ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, దిగంబర్ రెడ్డి, గుండెరావు పటేల్, బ్రహ్మానందరెడ్డి, నర్సింలు, రఘుపతి రెడ్డి, మి స్కిన్, షాదుల్ చిస్తి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర

## గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పారం పనులను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి టికె.అనిల్ కుమార్, తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచందర్ తో కలిసి పరిశీలించడం జరిగినది. పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో సక్రమంగా పనులు అందుతున్నాయా చేసిన పనులకి వేతనములు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కూలీలు నిరంతరం పనులు కొనసాగుతున్నాయని సరైన టైంలో వేతనములు చెల్లింపులు జరుగుతున్నాయని వివరించడం జరిగినది. అదేవిధంగా పని ప్రదేశంలో మంచినీరు నీడ సదుపాయం కల్పిస్తున్నారని తెలియజేయడం జరిగినది. రోజువారి కూలీల హాజరు నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టం ద్వారా ఏ విధంగా అటెండెన్స్ తీసుకుంటున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగినది. జిల్లా, రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పటిష్టంగా అమలు జరుగుతున్న విధానాన్ని చూసి సంతోషం వ్యక్తపరిచినారు. స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా రాయపోల్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటి మాకే నామ్ పర్ ఏక్ పేడ్ (అమ్మ పేరు పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క) నాటి అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించినారు. అనంతరం దండుమైలారం గ్రామం ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛహి సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత మేడం ప్రతిజ్ఞ చేపించడం జరిగినది. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఇతర ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటడం జరిగినది. అదేవిధంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను కలిసి గ్రామంలో చేపడుతున్న పనులు గురించి





పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేసి ప్రతి ఒక్కరు వారి అమ్మ పేరు మీద ఒక మొక్క నాటే విధంగా అందర్నీ ప్రోత్సహించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, స్పెషల్ కమిషనర్ షఫీ హులా, జాయింట్ కమిషనర్ నరసింహులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఏపీడి సక్రియ నాయక్, ఏపీడి చరణ్ గౌతమ్, సి ఆర్ డి ప్రోగ్రాం ఆఫీసర్స్ మురళి, కృష్ణమూర్తి, అంబేద్ ఖాన్, ఎంపీడీవో వెంకటమ్మ, ఏ పీ ఓ బి తిరుపతి చారి, ఈసీ రవికుమార్, టి ఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి పాల్గొనడం జరిగినది.

## లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్ఐ విద్య చరణ్ రెడ్డి

**అక్షర విజేత,నారాయణఖేడ్** :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పరిధిలో స్థానిక పోలీస్ కార్యాలయంలో శనివారం ఎస్ఐ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు శనివారం నుండి 28 తేదీ వరకు నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతలం ఎస్ఐ విద్య చరణ్ రెడ్డి మాట్లాడుతూ... నారాయ ణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఘర్షణలో కేసులు నమోదు చేసుకున్నవి ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజి చేసుకోనేందుకు ఇదొక మంచి అవకాశం అని స్థానిక ఎస్ఐ విద్య చరణ్ రెడ్డి అన్నారు.ఈ లోక్ అదాలత్ లో రాజి చేసుకుని కేసును పూర్తిగా కొట్టవేయడం జరుగుతుందని సూచించారు.ఈ అవకాశాన్ని నారాయణఖేడ్ ప్రాంతీయ వివిధ గ్రామాలకు చెందిన చిన్నచిన్న ఘర్షణలో కేసులు,ఇతర కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



### ప్రమాదాలకు నిలియంగా మారిన 161బి

### జాతీయ రహదారి గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించండి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నుండి పుల్కూర్తి 161 జాతీయ రహదారి అధ్వానంగా మారడంతో పాటు అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. చిన్నగా ఉండడం రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలు మొలవడంతో పాటు గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు ,కార్లు బస్సులు , లారీలు , వెళ్లలేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుకు ఇరువైపులా నీరు చేరి, గుంతలు ఏర్పడి వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు అధ్వానంగా మారిన సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికైనా జోక్యం చేసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు కోరుచున్నారు.











# కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**అక్షర విజేత,చొప్పదండి:**
చొప్పదండి పట్టణం కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, పద్మశాలి ముద్దుబిడ్డ, కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిపారు నేతన్నల కొరకు విశేషంగా కృషి చేశారని ప్రత్యేక తెలంగాణ కోసం బాపూజీ అహర్నిషలు చేసిన కృషిని పద్మశాలి లు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్,లూం యాజమాన్య సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్స్ మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, దండె లింగన్న, ఎలిగేటి తిరుపతి, చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య, పెంటి భూమయ్య, సిరిపురం జనార్ధన్, కళ్యాణపు శ్రీనివాస్ జక్కని మల్లేశం,



పవర్ లూం కార్మీక సంఘం అద్యక్షులు మారంపల్లి నాగభూషణం, చేనేత సహకార సంఘం కార్మీకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో ముందుకు సాగాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ పద్మశాలి కళ్యాణ మండప భవనంలో శనివారం పద్మశాలి అధ్యక్షులు భోగ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో పద్మశాలి సంఘ సభ్యులు తెలంగాణ ఉద్యమకారులు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పద్మశాలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పద్మశాలీలకు చెందిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనలో తన వంతు ఎంతో కృషిచేసిన ఏకైక తొలి బీసీ నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆస్తులను సైతం అందించి, ఉద్యమానికి ఊపిరి



పోసి పద్మశాలీలకు గుర్తింపు తీసుకువచ్చిన ఉద్యమ నేత అని పేర్కొన్నారు. సమస్యలపై కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుతూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు.

# బుడగ జంగాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుడగ జంగం వెంకటేష్

**అక్షర విజేత మహబూబ్ నగర్ జిల్లా**
మహబూబ్ నగర్ జిల్లా, హన్వాడ మండలం, మునిమోక్షం గ్రామంలో శుక్రవారం బుడగ జంగాలపై సామూహిక దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుడగ జంగం వెంకటేష్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మోతే తిరుపతయ్య లు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన బాధితులను శనివారం వారు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచినీళ్ల కోసం నల్లా నుండి ఇంట్లోకి వేసుకున్న ప్లాస్టిక్ పైపు రోడ్డుకు అడ్డంగా వేశారు అనే కారణంతో దాడికి పాల్పడ్డారని తెలిపారు. దళితులకి మంచినీళ్లు తాగే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. అదే గ్రామానికి చెందిన యాదవ కులస్తులు దండు శ్రీనివాస్, దండు అనిల్, దండు అంజిలయ్య, దండు అనిల్, దండు అంజిలమ్మ, దండు కవిత, దండు కృష్ణ, దండు ప్రవీణ్ లు బాధితుల ఇళ్లపై పడి మూకుమ్మడి దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో చల్ల రాజు, డొక్కా భాస్కర్ లు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని వివరించారు. చల్ల మహిబమ్మ, డొక్క శాంతమ్మ, డొక్కా దేవమ్మ, డొక్కా కాశీంలు గాయపడినట్లు తెలిపారు. ఈ విషయమై హన్వాడ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేవలం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, వారి పైన హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల




నిర్లక్ష్యం కారణంగా దళితులు, మహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మునిమోక్షం గ్రామంలోని దాడికి పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు హెచ్చరించారు.

# రికార్డు స్థాయిలో లడ్డు వేలం పాట.

## 7లక్షలకు జూనియర్ ఫ్రెండ్స్ గణనాథుడి లడ్డుని కైవసం చేసుకున్న లక్క రాజు ప్రశాంత్ కుమార్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
ఇబ్రహీంపట్నం లో లడ్డు వేలం పాట రికార్డు స్థాయిలోపలికింది. ఇబ్రహీంపట్నం కేంద్రంలోని జూనియర్ ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు 13 రోజుల పూజ అనంతరం రాత్రి నిమజ్జన కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఎంతో పవిత్రమైన గణనాథుడి లడ్డు వేలం పాట ఉత్కంఠ భరితంగా జరిగింది. ఈ వేలం పాటలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. కాగా అత్యధికంగా 7 లక్షల రూపాయలతో లక్కరాజు ప్రశాంత్ కుమార్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 రోజులు పూజలు అందుకున్న గణనాథుడి లడ్డు తీసుకునే అవకాశం రావటం చాలా ఆనందంగా ఉందన్నారు.



# ఇండ్ల నిర్మాణాదారులు మొరంను ఉచితంగానే తరలించుకోవచ్చు

**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో గల, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో గల రైతులు, ఇండ్ల నిర్మా ణదార ులు, వ్యవసాయ పనుల సాగు నిమిత్తం అవ సరమయ్యే మొరం ను బ్రోకర్ల మాటలు నమ్మకుండా ఉచితంగానే మొం ంను తరలించు కోవచ్చని బాల్కొం డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ము త్యాల సూనీల్ రెడ్డి ఒక ప్రక టనలో తెలిరపారు.



అంతేకాకుండా వ్యవసాయ పనుల కోసం మొరం అవసరమయ్యే రైతులు తమ పట్టా పాసుపుస్తకం జిరాక్స్ ను మండల తాసిల్దార్ కు అందించి, ఒకతెల్లటి కాగితం మీద దరఖాస్తు రాసిచ్చి వరద కాలువ పై గల మొరంను ఉచితంగానే తరలించుకోవచ్చని తెలియజేశారు. ఇండ్ల నిర్మాణందారులు సైతం మొరం అవసరమయ్యే వారు గ్రామపంచాయతీ అనుమతి పత్రాన్ని పొంది, అట్టి పత్రాన్ని శ్రీరాం ప్రాజెక్టు ఎఈ కి ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఉచితంగానే మొరం తరలించుకోవచ్చని ఆయన ఇండ్ల నిర్మాణదారులకు సూచించారు. బ్రోకర్లు, అధికారులు గానీ మొరం కోసం డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకొస్తే, అలాంటివి నివారించి, నిజమైన రైతులకు, ఇండ్ల నిర్మాణదారులకు ఉచితంగానే మొరం అందించేందుకు తాను వెంటనే స్పందించి అవసరమయ్యే మొరం అందించేలా కృషి చేస్తానన్నారు.

# గ్రామ పంచాయితీ ,మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వం దసరా పండుగకి బోనస్ ఇవ్వాలి

## బిజేపి నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**
రాష్ట్రం లో ని ప్రతి గ్రామ పంచాయితీ , మున్సిపాలిటీ లో పని చేస్తున్న కార్మికులకు దసరా పండగకి ప్రతి కార్మికునికి బోనస్ పదివేలు ఇవ్వాలని బిజెపి నాయకులు అరుణ్ రాజ్ శేరికార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చలి చాలనీ జీతం తో పని చేస్తున్నా కార్మికులకు ఈ దశరాకీ ఖచ్చితంగా ప్రతి ఒక్కరికీ రాష్ట్రవ్యాప్తంగా 10,000 చొప్పున బోనస్ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్ ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు.



# ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒకరి మృతి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. సర్ సిల్క్ పాత గేటు సమీపంలోని ఎస్పీఎం డ్రైనేజీలో ప్రమాదవ శాత్తు ఒకరు పడి మృతి చెందినట్లు స్థానికులు గమనించారు. స్థానికులు మాట్లాడుతూ.. మృతుడు పట్టణానికి చెందిన శంకర్ (56)గా గుర్తించినట్లు వారుదపేర్కొన్నారు. జరిగిన విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు వివరించారు.



# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సువర్ణ సెట్కార్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అక్షర విజేత,నారాయణఖేడ్ : నారాయణ ఖే డ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సువర్ణశెట్కార్ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ లు అభిషేక్ షత్కర్, విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, కో ఆప్షన్ సభ్యులు ఉబెద్, అల్లాపూర్ మాజీ సర్పంచ్ ఏక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడు ఐక్యతకై ముందుకు సాగండి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్.

**అక్షర విజేత ఖమ్మం :-**
తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీ కత్తి నెహ్రూ గౌడ్ అధ్యక్షతన ఎన్ ఎస్ టి రోడ్ నిర్మల హృదయ స్కూల్ పక్కన కత్తి నెహ్రూ రెసిడెన్సులో జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో పల్లె లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో హాస్టల్స్ నిర్మించడం జరుగుతుంది . ఆ హాస్టల్ లోని పేద విద్యార్థులందరూ కూడా ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . గీతా కార్మికులకు సేఫ్టీ మోకు లు 33 జిల్లాలలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . అలాగే జలగం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గౌడ జాతి ముద్దుబిడ్డ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి ప్రెసిడెంట్ గా నియామకం కావడం గౌడులకు గర్వదాయకం మరియు శుభపరిణామం అని అన్నారు . ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ పిసిసి ప్రెసిడెంట్ గారిని మరియు యువ నాయకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా శాఖ మంత్రివర్యులని తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించాలని తీర్మానించారు . ఖమ్మం నగరంలోని రఘునాధపాలెం లో 3600 గజాలస్థలం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంజూరు అయింది . ఆ స్థలంలో గౌడులందరూ ఐకమత్యంతో గౌడ పేద విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మించాలని దానికి రాష్ట్ర తెలంగాణ గౌడ సంఘం కూడా తమ వంతుగా ఆర్థిక సహకారం చేస్తుందని అన్నారు . గౌడ సంఘం రాష్ట్ర సీనియర్ కార్యదర్శి చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ , ఉపాధ్యక్షుడు బద్దం ధనుంజయ గౌడ్ , కళ్యాణ్ గౌడ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ , తెలంగాణ మహిళా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్ , ప్రజ్వల గౌడ్ , రాష్ట్రమహిళా వైస్ ప్రసిడెంట్ శైలజా గౌడ్ , వైస్ ప్రసిడెంట్ పంజాల రాజకుమారి గౌడ్ , జాయింట్ సెక్రటరీ పాల్గొన్నారు . ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి నూతన నియామకాలు ఇవ్వడం జరిగింది . జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్రీ చిత్తలూరి నర్సయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా మార్గం లింగయ్య గౌడ్ , జిల్లా కార్యదర్శులుగా వెంకట నరసయ్య గౌడ్ , కార్యదర్శి లు మెరువ వినోద్ గౌడ్ , రాష్ట్ర మహిళా కార్యదర్శిగా కత్తి విజయ్ కుమార్ గౌడ్ లను నియమించి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ , కల్లుగీత కార్మిక






సంఘం అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ గౌడ్ , కాంగ్రెస్ కిసాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కా శేఖర్ గౌడ్ పాల్గొన్నారు . సమావేశం అనంతరం బల్లేపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయానికి సందర్శించడం జరిగింది స్థానిక గౌడ సంఘ నేతలు కట్టెకోల వెంకన్న గౌడ్ , బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్ , బత్తిని ఉపేందర్ గౌడ్ , చిర్ర రాజు గౌడ్ మరియు మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు . దేవాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది . వారితోపాటు మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్ మరియు వారి రాష్ట్ర కార్యవర్గాన్ని , ఖమ్మం జిల్లా కమిటీ శ్రీ కత్తి నెహ్రు గౌడ్ , శ్రీమతి కత్తి విజయ్ కుమారి గౌడ్ , శ్రీ మార్కం లింగయ్య గౌడ్ , శ్రీ వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ లను కూడా ఘనంగా సన్మానించడం జరిగింది .

# తలకొక్కులచంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో లైబ్రరీ పాఠ్య పుస్తకాల పంపిణి

**అక్షర విజేతం**
జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల మర్కుక్ లో శనివారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు లైబ్రరీ పాఠ్యపుస్తకాలు విరాళంగా అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్,కార్యదర్శి టీ.మధు సూధన్ ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ ,ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ నరసింహారెడ్డి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తికి వినతిపత్రం అందజేత

**అక్షర విజేత, ఆర్మూర్ :**
భీంగల్ పట్టణంలో కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ భీంగల్ న్యాయవాదులు, సర్వ సమాజ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి సురేందర్ జిల్లా కోర్టుకి రావడంతో జిల్లా న్యాయ మూర్తి సునిత లకు వినతి పత్రం అందజేసారు. భీంగల్ లో కోర్టు ఏర్పాటు చేయడం ఆవశ్యకతను వివరించగా దీనికి న్యాయ మూర్తి సానుకూలంగా స్పందించారు. చుట్టూ పక్కల మండల ప్రజలకు ఆర్మూర్ కోర్టుకి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని భీంగల్ లో కోర్టు ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. ఆర్మూర్ కోర్టులో, భీంగల్ కేసులు చాలా ఎక్కువగా ఉన్నాయని జనాభా పరంగా చాలా ఎక్కువగా ఉందన్నారు. నూతన మున్సిపాలిటీగా ఏర్పడిందని, చుట్టూ పక్కల ఆరు మండలాలను కలుపుకొని, భీంగల్ లో కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు చవ్వ అశోక్, గజ్జల చైతన్య, సుర సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెల లక్ష్మణ్, సర్వ సమాజ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని అమరవీరుల స్థూపం వద్ద నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల మండల సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు, తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల మండల సంఘం నాయకులు మల్లూరి రాజారామ్, జాంబవ చాంబర్, మామిడి రాజారాం, పెంట పెయింటర్ రవి పలువురు మాట్లాడారు. నిత్యం దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల కోసం నిరంతరం కృషిచేసిన నేత కొండ లక్ష్మణ్ బాపూజీ అని వారు కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తన తుది శ్వాస వదిలేవరకు ఉద్యమాన్ని కొనసాగించారని, మంత్రివర్యులుగా పదవులు నిర్వర్తించి నిరంతరం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషిచేసిన మహెూన్నతమైన వ్యక్తి అని అన్నారు.

## రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చిన దారిగం యూత్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ మండలం దారిగంకు సరైన రహదారి లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడుగడుగునా గుంతలు ఏర్పడి బైకులు కూడా నడపలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో రోగులను, వృద్ధులను, గర్భిణులను ఆసుపత్రికి తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దరిగాం యూత్ సభ్యులు అంతా కలిసి శనివారం ట్రాక్టర్ల ద్వారా మొరం పోయించి రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేశారు.ం



## పిల్లల విద్యాభ్యాసనపై ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

### జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### పిల్లలను బడికి రోజు పంపాలి

### మండల విద్యాధికారి నీలకంఠం

**అక్షరవిజేత,పాపన్నపేట**
ప్రతిరోజు తమ పిల్లలను బడికి పంపే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. పాపన్నపేట మండలంలో శనివారం కొత్తపల్లి ఉన్నత పాఠశాల, లింగాయపల్లి చీకోడ్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రతి రోజు బడికి పంపాలని, ఇంటిదగ్గర చదువుకునేలా చూడాలని, జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు పరశురాం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమశేఖర్, దత్తు రెడ్డి,శివ కుమార్, నాగభూషణం, వేణు, స్వర్ణ, ప్రసాద్ రెడ్డి, తులసీరామ్,సి అర్ పి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

